

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 27 నవంబర్ 2024 21 పేజీలు


## ధాన్యం కొనుగోలును

# సమర్థవంతంగా చేపట్టాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- సన్న రకం ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తిచేయాలి
- ధాన్యానికి సంబంధిత రైతు ఖాతాలలో నగదు మూడు రోజులలోగా జమ చేయాలి
- రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకోవాలి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికార యంత్రాంగం సమర్థవంతంగా (మిగతా 2లో)






## బిఆర్ఎస్ హయాంలో ఆలయాలు

# అభివృద్ధికి నోచుకోలేదు

- దేవుళ్ళను అలంకరిస్తే భక్తులు ఆకర్షితులవుతారు
- దేవాలయ భూముల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**సూర్య-పెద్దపల్లి రూరల్**

బిఆర్ఎస్ హయాంలో ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదని, దేవుళ్ళను అలంకరిస్తే భక్తులు ఆకర్షితులవుతారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో రూ.50 లక్షలతో చేపట్టే శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి (మిగతా 2లో)

## నేను మంచోన్ని కాదు

# వడ్డీతో సహా తిరిగిస్తా

- సిరిసిల్ల దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో అధికారులపై కేటీఆర్ ఫైర్
- సిరిసిల్లలో కాంగ్రెస్ కార్యకర్త కలెక్టర్ గా ఉన్నాడంటూ విమర్శ
- భవిష్యత్తు మనదేనంటూ పార్టీ శ్రేణులకు భరోసా
- సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత
- ప్రజల తిట్లు వింటే రేషమున్నోడెవడూ బతకడని సీఎంపై సెటైర్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

నేను మంచోన్ని కాదు, రాసి పెట్టుకోండి వడ్డీతో సహా తిరిగిస్తా... అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ పార్టీ అనుకూల వైఖరి అవలంబిస్తున్న అధికారులపై ఫైర్ అయ్యారు. ఈనెల 29న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దీక్ష దివస్ సందర్భంగా (మిగతా 2లో)




# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

2లో

**సూర్య మెట్‌పల్లి**

- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్
- గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



## నియోజకవర్గ

# అభివృద్దే ధ్యేయం!

**సూర్య, కోనరావుపేట**

- మల్కాపేట రిజర్వాయర్ పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తాం
- కోనరావుపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

2లో



# ధాన్యం కొనుగోలును సమర్థవంతంగా చేపట్టాలి

**(మొదటి పేజీ తరువాయి)**

నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం న్యూఢిల్లీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్రం నుండి రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్రంలో దాదాపు. 8 012 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో సన్నరకం, దొడ్డురకం దాన్యం కొనుగోలులో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం త్వరలో రేషన్ కార్డుదారులకు, వసతిగృహాలు, గురుకులాలకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టనున్నందున ఆ దిశగా సన్న రకం ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, ఇతర అన్ని మౌలిక వసతులు కల్పించాలని, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం తూకంలో తరుగు చేయకూడదని, ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్ లలో సంబంధిత రైతుల వివరాలు నమోదు చేసి వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని తెలిపారు. ధాన్యం దిగుమతిలో రైస్ మిలర్లు ఆలస్యం చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని, రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధిత రైతు ఖాతాలలో నగదు 3 రోజులలోగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 30న రైతు పండగ విజయోత్సవం లోపు రైతుల ఖాతా లలో 2 లక్షల రూపాయల లోపు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రులు, ప్రత్యేక అధికారులు, జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు వారి పరిధిలోని కొనుగోలు ప్రక్రియను సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి కలెక్టరేట్ వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అడిషనల్ కలెక్టర్లు, మార్కెటింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష నిర్వహించారు.జిల్లాలో కొనుగోలు పూర్తయిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. 100 శాతం కొనుగోళ్లు పూర్తిచేయాలని ఆదేశించారు. పనిచేయని తేమ యంత్రాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని, ధాన్యం శుభ్రపరిచే క్లీనర్లు, ఆరబెట్టే పరికరాలను కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఉంచాల న్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిష నర్ చాహత్ బాజ్పేయి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేను మంచోన్ని కాదు-వడ్డీతో సహా తిరిగిస్తా

**(మొదటి పేజీ తరువాయి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ భవన్ లో జరిగిన సన్నాహక సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సిరిసిల్లలో కాంగ్రెస్ కార్యకర్త కలెక్టర్ గా కొనసాగుతున్నాడని, బిఆర్ఎస్ నాయకులను పార్టీ మారాలంటు ఒత్తిడి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎవడికి భయపడాల్సిన అవసరం లేదు, భవిష్యత్తు మనదేనంటూ పార్టీ కేడర్ కు భరోసానిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన సంవత్సర కాలంలో ప్రజలకు చేసిందేమీ లేదన్న ఆయన,ఆరు గ్యారంటీలు కాదు అర గ్యారెంటీ మాత్రమే అమలైందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీఎం గా ప్రమాణస్వీకారం చేసి ప్రజలకు చేసిందేమీ లేదన్న కేటీఆర్,దేవుడు పైన ఒట్లు, కెసిఆర్ ని తిట్లు, ఆరు గ్యారెంటీలకు తూట్లు పొడిచాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ప్రజల నుంచి ఇంత వ్యతిరేకత మూట కట్టుకున్న పార్టీని తాను ఎప్పుడు చూడలేదన్న కేటీఆర్,ప్రజల తిట్లు వింటే రోషమున్నోడెవడు బతకడని, రేవంత్ రెడ్డి కాబట్టి బతుకుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ని బిజెపి అన్ని విధాలుగా కాపాడుతోందని, బిజెపి పై కూడా తమ పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడు బండి సంజయ్ అంటూ ప్రజలు మాట్లాడుకుంటున్నారన్నారు. ఎవరు అవునన్నా, కాదన్నా తెలంగాణ రాష్ట్రం సాధించింది కెసిఅరే నని, కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర సాధనకు పునాది పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను త్యాగం చేసి, పార్టీ పెట్టి కెసిఆర్ అలుపెరుగని పోరాటం చేశాడన్న ఆయన, కెసిఆర్ దీక్షతో తప్పక కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. దీక్షా దివస్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని, భావితరాలకు ప్రత్యేక తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమ తీరుతెన్నులను, కేసీఆర్ చేసిన అసామాన్య త్యాగాన్ని వివరించాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పునర్వైభవం పొందేలా కార్యకర్తల కృషి చేయాలని, మరోసారి అన్ని స్థానిక సంస్థల సీట్లను కైవసం చేసుకోవాలని పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ జెడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణా రాఘవారెడ్డి, వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్,అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణలతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం!

**సూర్య, కోనరావుపేట**

మంగళపల్లి గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరుతుందని, ఈ ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం కోనరావుపేట మండలం సుద్దాల క్రాస్ రోడ్ నుండి మంగలపల్లి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి, కొలనూర్,రామన్నపేట మధ్యలో రూ.కోటి 90 లక్షలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, మల్కాపేట లో రామాలయానికి వెళ్లే దారిలో రూ.90 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో నాయకులకు ఎన్నిసార్లు మొరపెట్టు కున్నా పట్టించుకున్న పాపా న పోలేదని,ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం మంగళ పల్లె గ్రామానికి బీటీ రోడ్ నిర్మాణానికి రూ.కోటి 30 లక్షల నిధులను మంజూరు చేసి భూమి పూజ చేశానన్నారు.



వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా చేస్తున్నామన్నారు.మాల్కపేట రిజర్వాయర్ పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేసి ప్రాజెక్ట్ లో నీటిని నింపుతామన్నారు.దేశ చరిత్రలో సాహసభ్యతమైన నిర్ణయాలు తీసుకొని దేశానికి తెలంగాణ రాష్ట్ర ఒక రూల్ మోడల్ గా ఉండేలా రైతు రుణమాఫీ గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసింది తప్ప రైతులకు చేసిందేమీ మొన్నటి రోజు సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటనలో ప్రభుత్వ మొత్తం ఒక రోజంతా వేములవాడలోనే ఉందని, సీఎం ఈ ప్రాంతానికి వరాల జల్లులు కురిపించాడన్నారు.వేములవాడ ఆలయ అభివృద్ధికి, రోడ్ల వెడల్పు ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం ఏ సమస్య వచ్చినా మీలో ఒకడిగా ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసుకువస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి నిధులను మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ పంచాయతి రాజ్ శాఖ మంత్రి సీతక్కలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాల్లపల్లి ప్రభాకర్,డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి,వెంగలివెంకటేష్,నాగభూషణం,బాలరాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**సూర్య మెట్‌పల్లి:-**

గురుకుల పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించా లని, విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలని. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ గురుకుల పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. బుధవారం పట్టణం లోని ఆరాపేట సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాల ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా భోజనశాలను, వంటగ దిని, టాయిలెట్స్ లను, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని. స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్ ను రిపేరు చేయిం చాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశిం చారు. పాఠశాల నిర్వహణలో భోజన ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆయన వెంట షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి అధికారి రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మోహన్ తదితర అధికారులు ఉన్నారు.

## పెద్దాపూర్ గురుకుల పాఠశాల ఫుడ్ ఇంచార్జ్ సస్పెన్షన్

**సూర్య మెట్‌పల్లి:-**

మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ (బాలుర) గురుకుల పాఠశాల ఫుడ్ ఇంచార్జ్ కిషోర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాల్లో నాణ్యత లేనందున ఫుడ్ ఇంచార్జ్ గా ఉన్న ఉపాధ్యాయుడు కిషోర్‌ను సస్పెండ్ చేస్తూ సంబంధిత ప్రిన్సిపాల్‌కు మెమోను జారీ చేశారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్థవంతంగా సేవలందించాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. .ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ మురళి కృష్ణ, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, సి.ఐ లు శ్రీనివాస్, మధుకర్, శ్రీలత, ఎస్.ఐ లు కిరణ్, ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్, శ్రీనివాస్,దిలీప్, పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదు

**(మొదటి పేజీ తరువాయి)**

పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుతో కలిసి మంగళవారం మంత్రి శంఖుస్థాపన చేశారు. అంతకు ముందు మంత్రికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఎడ్లబండిపై మంత్రి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సాగు లో లేని దేవాదాయ భూముల్లో మహిళా శక్తి పథకంలో భాగంగా సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.దేవాలయ భూములను సర్వే నెంబర్ల వారీగా విచారణ చేసి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మహిళ సాధికారత కోసం సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయని ప్రాంతాల్లో పామాయిల్ తోటలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యాదద్రిలో గత ప్రభుత్వం ఆలయం నిర్మించింది కానీ భక్తులకు ఎలాంటి వసతులు కల్పించలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భక్తులకు తాగునీరు, భక్తులు సేద తీరేందుకు డార్మిటర్ నిర్మాణం, ఇతర వసతులు పూర్తి స్థాయిలో కల్పించామని చెప్పారు. గత ప్రభుత్వం ఆలయాల్లో నిర్వహించే పల్లకి సేవలో మాములుగా నిర్వహించేదని, ఆలయాల్లో వచ్చిన వెండి, బంగారంతో పల్లకి, అలంకరణ సామాగ్రిని తయారు చేయించే ప్రణాళికలు తయారు చేయిస్తున్నామని వెల్లడించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దూప దీప నైవేద్యాలు పథకంలో అన్ని దేవాలయాలను చేర్చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆలయ చైర్మన్ మందల సుభాషిణి రెడ్డి, ఎండోమెంట్ అదనపు కమీషనర్ సుప్రియ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప ,ఈఓ ముద్దసాని శంకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బండారి రామ్మూర్తి , మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, మాజీ సర్పంచులు చంద శంకర్, చుంచు సదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందల సత్యనారాయణ రెడ్డి, ధూప దీప నైవేద్యం అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు కొండపక శ్రీనివాస్, జిల్లా సలహాదారు లు శేషం సురేష్ శర్మ, ఉప అధ్యక్షుడు శివ చందర్ నాయకులు కందుల అశోక్, చుంచు చందు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 27 నవంబర్ 2024





# ప్రజాపాలన కళా యాత్ర...

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర తేది 19-11-2024 నుండి 07-12-2024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర మంగళవారం బోయినిపల్లి మండల కేంద్రం, నిలోజిపల్లి, విలసాగర్ గ్రామాల్లో జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుంది. గృహ జ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్‌ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణించాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణించాలని స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రములో ప్రారంభం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిపెల్లి లచయ్య, మాజీ ఎంపీ టీసి సభ్యులు పిట్టల రమేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్య క్షుడు పెండ్యాల శ్రీనివాసరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ఎల్లయ్య, జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సేన ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**- రాజ్యాంగ పుస్తకాల పంపిణీ**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, రాజ్యాంగ బుక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ కమిటీ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిరంతరం శ్రమించి భారతదేశంలో జీవిస్తున్న ప్రతి ప్రాణికి హక్కులు కల్పిస్తూ సామాజిక సమానత్వం కల్పించి భారత రాజ్యాంగాన్ని ప్రపంచ మేధావులు ప్రపంచంలో కెల్లా గొప్ప రాజ్యాంగంగా రూపొందించారు. ఈ కార్యక్రమంలో నూకలమర్రి మాజీ ఎంపీటీసీ బొడ్డు రాములు, శాతరాజుపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుడిసె మనో జ్ కుమార్, బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి లక్కీ సాగర్, నేదూరి శ్రీకాంత్, నేదూరి రాజు, మల్లారం హరీష్,ఆరెల్లి రాజు, ఉల్లెందుల శ్రీను, అలువాల రాము, పొత్తూరి మనోహర్ పాల్గొన్నారు.



## నర్మాలలో శిక్షణ ఐఏఎస్‌ల సందర్శన

**సూర్య గంభీరావుపేట**



ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు ప్రాచీ కుమా ట్, శివం ప్రకాష్, ఉత్సవ్ ప్రసార్, అక్షయ్ జైన, మొనికా నారాయన్‌ల బృందం శిక్షణ కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో మంగళవారం పర్యటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను పరి శీలించారు. గ్రామంలో సందర్శించి బీడీ కార్మికులతో మాట్లాడారు.ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో విద్యార్థులతో చాలాసేపు గడిపి పిల్లలతో మధ్యాహ్న భోజనం చేశారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు, కంపోస్ట్ షెడ్డు ఎగువ మానేరు జలాశయం సందర్శించారు.

## ఎంపీడీవోను వెంటనే సస్పెండ్ చేయాలి

**- మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట ఎంపీడీవోను వెంటనే సస్పెండ్ చేయాలని తాజా మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున కోలమద్ది గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంట్రాక్టర్ ఏనుగు కేశవరావుకు గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో రావాల్సిన బిల్లుల కోసం గ్రామపంచాయతీ ముందు ఆత్మహత్యా యత్నం పాల్పడగా జిల్లాలోని మాజీ సర్పంచ్ లు చాకలి రమేష్ గున్నాల లక్ష్మణ్ గాండ్ల సుమతి తాడేపు ఎల్లం చిట్నేని శ్రీనివాసరావు ఏనుగు కేశవరావును పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వారికి రావలసిన పెండింగ్ బిల్లులు పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ ఈవో నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఇట్టి సమస్యపై పూర్తి స్థాయిలో విచారణ చేసి స్పెషలాఫీసర్ ఈవో గ్రామపంచాయతీ జనరల్ ఫండ్‌లో నుండి బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిన వారిపై జిల్లా యంత్రాంగం విచారణ చేసి సస్పెండ్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య,ఇల్లంతకుంట**



నవంబర్ 26ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్‌లో భారతదేశానికి పటిష్టమై రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ, జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు.స్కూల్ ఆవరణలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి విద్యార్థులలో ఐక్యతా భావాన్ని పెంపొందించడానికి వారికి రాజ్యాంగ పీఠిక చార్ట్ ప్రదర్శన, ఉపన్యాసాలు, క్విజ్ కార్యక్రమాల అనంతరం ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ కుమార్ మాట్లాడుతూ న్యాయం సమ్మిళిత అభివృద్ధి వైపు దేశాన్ని నడిపించడంలో ప్రాముఖ్యత చూపిస్తుందన్నారు. భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం యొక్క ప్రధాన సూత్రాలను ప్రతిబింబిసుందన్నారు. రాజ్యాంగం దేశం యొక్క బహువచన స్వభావాన్ని గౌరవించడం ద్వారా భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, ఘనీ బిజూ, మహేందర్, రాజేందర్, రేణుక, నాయనా, దివ్య లతో పాటు సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కుల పంపిణీ

**సూర్య తంగళ్లపల్లి**



మండపల్లి గ్రామంలో పదిమందికి 3,41000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జలగం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని,ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలు కార్పొరేట్ ఆసుపత్రిలలో చికిత్స చేసుకోగలుగుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా లబ్దిదారులు ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్, మండల నాయకులు బాలసాని శ్రీనివాస్, హారిక రెడ్డి, చందు, ప్రశాంత్, దుర్గారెడ్డి,గుంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ మానేరులో వేల్పుగొండ వాసి గల్లంతు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని ఎగువ మానేరు జలాశయం లోదూకి ఓ వ్యక్తి గల్లంతైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం వేల్పుగొండ గ్రామానికి చెందిన నందిగారి భరత్ కుమార్ (32) ఏగువ మానేరులో దూకి గల్లంతయ్యాడు. సమాచారం అందిన వెంటనే గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ సిబ్బందితో అక్కడికి చేరుకుని గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

**సూర్య తంగళ్లపల్లి**



సారంపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. విజయోత్సవాలలో భాగంగా నర్సరీ ప్రారంభోత్సవం,పొలంబాటకు భూమి పూజ, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగిల రాజు,ఏఎంసీ డైరెక్టర్ రాములు,అనీఫ్,ఆనందం, గంగారం, శరత్,కిషన్, అభి,రాము,శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ గాంధీ ఉపాధి హామీ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముస్తాబాద్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గూడెం గ్రామానికి చెందిన అవునూర్ సుధాకర్ అనే రైతు పశువుల షెడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ నేతలు భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు, ఏఎంసి డైరెక్టర్ మారుపాక శంకర్,జిల్లా ఎస్సీ సెల్ కో కన్వీనర్ గంగాధరీ రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేర శ్రీనివాస్,బంధేలా పర్శురాములు,పులి విజయ్,గ్రామ కార్యదర్శి అరుణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సడిమెల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ డిగ్రీ ఉమెన్స్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల కేంద్రంలోనీ ట్రైబల్ డిగ్రీ ఉమెన్స్ కాలేజీలో రాజ్యా ంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు.డిస్టిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీస్ సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థినిలు ఆడి పాడి అందర్నీ అలరించారు.కార్యక్రమంలో ఏజిపి కళ్యాణ్ చక్రవర్తి, సీనియర్ న్యయవాదులు కుంట శ్రీనివాస్, ఆడేపు వేణు, న్యాయవాది వెంగల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రెహానా ఇఫాత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 27 నవంబర్ 2024 4



# ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజా పాలన చేస్తున్నది సీఎం రేవంత్

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**

ప్రజల సమస్యలను గుర్తించి, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజా పాలన చేస్తున్నది సీఎం రేవంత్ రెడ్డి అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలు సందర్భంగా పంచాయతీ దినోత్సవం లో భాగంగా రాయికల్ మండలం అల్లిపుర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో రూ.4 లక్షల వ్యయంతో మరుగు దొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి,గ్రామంలో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సామూహిక ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లిపూర్,శ్రీరామ్ పూర్ రోడ్డు మంజూరు చేశాం అని,రాయికల్ పట్టణం లో 5 కోట్ల తో టియుఐ.ఎఫ్.డిసి నిధులతో అభివృద్ధి పనులు చేశామని ఆయన అన్నారు. గురుకుల పాఠశాల కాస్మొటిక్ చార్జీలు 30 శాతం పెంచిన ఘనత రేవంత్ రెడ్డి దేనని ఆయన అన్నారు.100 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ జగిత్యాలకు మంజూరు అయ్యిందని, వివిధ దేశాల్లో రాజ్యాంగాన్ని చదివి మన దేశానికి తగినట్లు రాజ్యాంగం రచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని,రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వారి ఆశయాలకు అనుగుణంగా ఉండాలనీ, ఆశయం కోసం పాటు పడాలని కోరారు.రాయికల్ అభి వృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లోఎంపీడీవో చిరంజీవి, ఎంపీ ఓ సుష్మ,ఎంఈఓ రాఘవులు,పాక్స్ చైర్మన్ రాజ లింగం,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,గన్నే రాజీ రెడ్డి,ముకీద్,వెంకటేష్,సంజీవ్ రావు, మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

# రైతు నేస్తంలో ప్రతి ఒక్కరైతు పాల్గొనాలి

## - పర్లపల్లి జ్యోతి - పూడూరు రైతు వేదికలో పంట సాగు పై అవగాహన

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. వరి పంట తర్వాత జీరో టిల్లెజ్ విధానంలో సాగు చేయవలసిన పంటల గురించి డ్రోన్స్ ప్రస్తుత వ్యవసాయంలో ఎలా ఉపయోగపడుతున్నాయి వాటిని వాడే విధానం పిచికారి చేసుకునే విధానం రైతులు ఏ విధంగా ఉపయోగించుకోవాలో శాస్త్రవేత్తలు వివరించారు. డ్రోన్స్ కి సంబందించి మామిడి పంటలో స్ప్రే చేసుకునే విధానాన్ని, సందేహాలను శాస్త్రవేత్తలతో పూడూరు గ్రామానికి చెందిన వెల్మల రాంరెడ్డి మాట్లాడి తెలుసుకున్నారు.పూడూరు సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్ రెడ్డి జీరో టిల్లెజ్



విధానంలో సాగు చేసిన మొక్కజొన్న పంటలో సందేహాలను శాస్త్రవేత్తలతో మాట్లాడి తెలుసు కున్నారు. ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడి తెలుసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ అవకాశాన్ని మండలం లోని రెట్కతులు సద్వినియోగం చేసు కోవాలని మండల వ్యవసాయ అధికారిణి పర్ల పల్లి జ్యోతి తెలిపారు. గౌరపూర్ గ్రామంలో బండ రవీందర్ రెడ్డి జీరో టిల్లెజ్ (వరి పంట తర్వాత దున్నకుండ డైరెక్టుగా విత్తుకునే విధానం)విధానంలో సాగు చేస్తున్నటువంటి మక్కా పంటను మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రీష్మ, రాజేష్,శ్రీలత,ప్రశాంత్, డబ్బుతిమ్మాయిపల్లి మాజీ ఎంపీటీసీ జగన్మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# తిప్పన్న పేటలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్న పేట అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చింతకుంట్ల గంగాధర్, అంబేద్కర్ సంఘం తిప్పన్న పేట మాజీ అధ్యక్షులు నీరటి వెంకటేష్, పోతుల లక్ష్మి నర్సయ్య, సీనియర్ మాల సంఘ నాయకులు జక్కుల దేవయ్య, చింత కుంట్ల తిరుపతి, చిత్తరి నారాయణ, మ్యాదరి రమేష్,ఎర్దండి గంగాధర్, పోతుల నరేష్, కులసంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, దీటి వెంకటేష్, బిజెపి న్యాయవాదులు తొగిటి తిరుమలేష్, గొంటి కిరీటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి మూల స్తంభం రాజ్యాంగం

**సూర్య జగిత్యాల**

భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగమే మూల స్తంభంగా తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో భారత రాజ్యాంగ 76 వ వార్షికోత్సవం వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి హరి ఆశోక్ కుమార్ తో పాటు సంఘ ప్రతినిధులు నివాళులర్పించారు. పటిష్ట భారత్ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్మల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, పి.ఆశోక్ రావు,సింగం గంగాధర్,కండ్లే గంగాధర్,కరుణ, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



భారతదేశ రాజ్యంగం ఆమోదించబడి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయ. పట్టణంలో కొత్త బస్టాండ్ వద్ద అఖిలపక్షం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏం.డి.షాకీర్ సిద్దికి,ఆకుల ప్రవీణ్, బత్తుల భరత్, కోరుట్ల రాజు,మ్యాత కిరణ్, పెద్దపూర్ రంజిత్, బత్తుల నరేష్, మార్గం రాము, అజయ్, బాజిబాయ్, మాక్బుల్, అలిమ్ పాల్గొన్నారు.

# ఘనంగా సపోస్ క్రిస్మస్ సంబరాలు

**సూర్య జగిత్యాల**




జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ సిఎస్ఐ వెస్లీ చర్చిలో మంగళవారం రాత్రి సపోజ్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫాస్ట్రేట్ చైర్మన్, ఆలయ గురువు రైట్ రెవ జీవరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతంకు సంబంధించిన ప్రత్యేక నాటికను ప్రదర్శించారు. సండే స్కూల్ పిల్లలు, కమిటీ సభ్యులు పరిశుద్ధ బైబిల్ గ్రంథంలోని పాత్రలకు సంబంధించి ధరించిన వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. క్వాయర్స్, సంగీత వాయిద్యాలతో పాడిన భక్తి గీతాలతో క్రైస్తవులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. అనంతరం జరిగిన ఆరాధనలో ఆలయ గురువు రైట్ రెవ జీవరత్నం మాట్లాడుతూ క్రైస్తవులు క్రిస్మస్‌ని ఏ విధంగా చూడాలి, క్రిస్మస్ ద్వారా దేవుడు మానవాళికి పంపిన సందేశం ఏమిటి అనే అంశంపై వర్తమానాన్ని అందించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో క్రిస్మస్ సంబరాలు సమీపిస్తున్న క్రమంలో క్రైస్తవ కుటుంబాల్లో అప్పుడే దుస్తుల కొనుగోలుకు సిద్ధమవుతున్నారు.

# న్యాయవాదులపై దాడులు చేస్తే సహించేది లేదు

**సూర్య మెట్‌పల్లి**



ప్రజలకు న్యాయాన్ని అందించే న్యాయవాదులపై దాడులు చేస్తే సహించేది లేదని బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి అన్నారు. నిజామాబాద్‌కు చెందిన న్యాయవాది ఖాసీంపై గూండాలు దాడి చేసిన ఘటనపై మంగళవారం మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ముందు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాడికి పాల్పడ్డవారు ఎంతటివారైనా, వెంటనే అరెస్ట్ చేసి, వారిపై పోలిసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ సైతం వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణ పార్లమెంట్ సభ్యులు కూడా ఉభయసభల్లో బిల్లు ప్రవేశపెట్టడంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అనంతరం న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణు గోపాల్, సీనియర్ ఈసి మెంబెర్ ఒజ్జెల శ్రీనివాస్, జూనియర్ ఈసి మెంబెర్ మన్నె గంగాధర్, లైబ్రరీ సెక్రెటరీ కోట రాజారెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
## - గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**సూర్య మెట్‌పల్లి**



గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సూచించారు. బుధవారం మెట్ పల్లి మండలంలోని పెద్దపూర్ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల వంట గది, విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

# సినిమా షూటింగులకు అనువైన స్థలం జగిత్యాల జిల్లా

## - సినీహాస్య నటుడు రఘుబాబు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పరిసర ప్రాంతంలో రాజ్ నరేంద్ర దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రంలో నటించడానికి విచ్చేసిన ప్రముఖ సినీహాస్య నటుడు రఘుబాబు జగిత్యాల పరిసర ప్రాంతాన్ని చూసి ఆనందాన్ని వ్యక్త పరిచారు. షూటింగ్‌లకు అను వైన స్థలం అని కొనియాడారు. దాదాపు 450 చిత్రాలలో నటించానని నేడు ఈ జిల్లాకు రావడం ఇక్కడి ప్రజల ఆదరణ మరువలేనిది అని అన్నారు. రఘుబాబును చూసి ప్రజలు సెల్ఫీలు దిగి సందడి చేశారు. ఈ సందర్భంగా కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు రఘుబాబును శాలువా సత్కరించారు. ఫోటోగ్రఫర్ జి ఎల్ బాబు, నిర్మాతలు విష్ణు వర్ధన్, మల్లి ఖార్జును, నటుడు భూసారపు శ్రీనివాస్ గౌడ్, కోటగిరి వంశిధర్, బాల ముకుందం, కొమురవెల్లి లక్ష్మీనారాయణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలలో భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు లంకసదయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 05.**

ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలలో ఎంతో గుర్తింపు ఉందని ఆల్ ఇండియా యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య,మండల కన్వీనర్ జూపాక ఉమామహేశ్వర్ లు అన్నారు. మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ జూపాక ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యంగాన్ని అందరికీ ఆమోద యోగ్యంగా రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని కొనియాడారు. 1949 నవంబర్ 26వ తేదీన



రాజ్యాంగం ఆమోదం పొందిన తర్వాత 1950 జనవరి 26వ తేదీన రాజ్యంగం అమల్లోకి వచ్చిందన్నారు. భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమే అన్నారు. ఈ ప్రపంచంలో పలు దేశాలు తమ రాజ్యాంగానికి తగ్గట్లు నడుస్తున్నాయనీ,మరికొన్ని తమ మత ఆచారాల ఆధారంగా పాలింపబడుతున్నాయన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అందరినీ సమానంగా చూడాలని, అందరికీ అవకాశాలివ్వాలని,ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చని,ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని,ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని చేపట్టొచ్చని. ఇలా అనేక హక్కులన్నీ కూడా రాజ్యాంగం కల్పించిందన్నరు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల రాజేశం,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. మునీర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ ,మాజీ సర్పంచులు మాదాసు సతీష్,ఓరుగంటి కొమరయ్య,మాజీ ఎంపీటీసీ లు పోట్యాల మొండయ్య, మొగిలిసదానందం, అంబేద్కర్ సంఘం మాజీ కన్వీనర్ దుర్గం మల్లేష్,ఎ ాత్రికేయులు సోన్నాయి టెంకం చంద్రమౌళి,రావి కోటేశ్వర్,బాల శివప్రసాద్,బందెల శ్రీనివాస్,జిలుకర రమేష్,అంబేద్కర్ సంఘ నాయకులు కుంట శ్రీకాంత్,పాల శంకర్,చెవుల రాజయ్య,బండి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల మండలి ఎన్జీఓ సమాజ సేవలోనూ ముందుంటుంది

**సూర్య మంథని**



ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ మానవ హకుల మండలి ఎన్జీఓ అధ్యక్షులు అయిలి నేని శ్రీనివాసరావు ఆదేశాలమేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాచిడి దిలీప్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని 7వ వార్డులో ఉచిత నేత్ర పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచిత వైద్యం తోపాటు,బోజన వసతి,రవాణా సౌకర్యాలు కల్పిస్తామని ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీఓ బాధ్యులు తెలియజేశారు..జాతీయ మానవ హక్కుల మండలి సమాజ సేవలో సైతం ముందుంటుందని,అన్ని దానాల్లో కెల్ల నేత్ర దానం గొప్పదని,అందరికీకంటి చూపు లక్ష్యంగా నేత్ర వైద్య పరీక్షల శిబిరం నిర్వహించామని ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీఓ పెద్దపల్లి జిల్లా ఛైర్మెన్ మాచిడి దిలీప్ అన్నారు. సేవ చేయాలనే ఆలోచన ఉండాలే కానీ,చిరు ఆలోచనతో కూడా గొప్ప కార్యంగా మలుచవచ్చని,సమాజంలో కంటి చూపు సమస్య తీవ్రమైందని,అందరికీ చూపు..అన్ని సామాజిక సేవా సంస్థల ఆలోచన కావాలని,సమాజ సేవలో ముందంజలో ఉంచుతున్న జాతీయ అధ్యక్షులు శ్రీనివాసరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలని జాతీయ మానవ హక్కుల మండలి నార్త్ జోన్ అధ్యక్షులు కొరిపెల్లి ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, మల్కాజ్ గిరి జాతీయమానవ హక్కుల మండలి ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు అరుణ్ గౌడ్, పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ వైద్య శ్రీకాంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాచిడి కృష్ణమూర్తి,జిల్లా సమన్వయకర్త డి సరిత,ఎన్జీఓ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు జాడి ప్రభాకర్,మంథని మండల వైస్ ప్రసిడెంట్ మానెం మనోజ్,ఎన్జీఓ వాలింటర్లు,సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో డిసెంబర్ 9 నుంచి 55వ రక్షణ పక్షోత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో డిసెంబర్ 9వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడానికి యజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25వ తేదీ నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు యాన్యువల్ సేఫ్టీ పక్షోత్సవాలు-2023 నిర్వహించాలని మొదట నిర్ణయించారు. కాగ అనివార్య కారణాల వల్ల డిసెంబర్ 9 వ తేదీకి మార్చడం జరిగింది. ఈ మేరకు యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. 55వ రక్షణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచింది. 22 భూగర్భ గనులు, 17 ఓపెన్ కాస్ట్ లు, టీఎస్ జన్ కో ఓపెన్ కాస్ట్, సిహెచ్ పిలు, ఏరియా వర్క్ షాప్, 132 కెవి సబ్ స్టేషన్, సోలార్ ప్లాంట్ లు, కాలనీలు, ఎంవిటిసి లు, హాస్పిటల్స్, సాండ్ స్టోయింగ్ లలో ఈ ఉత్సవాలు నిర్వహించాలని సూచించింది. అన్ని ఏరియాలను మూడు విభాగాలుగా విభజించి ప్రత్యేక కమిటీల ద్వారా రక్షణ అధికారుల బృందం తనిఖీలు నిర్వహిస్తుంది. మొత్తం 67 ప్రైజ్ లు ఇస్తారు.

## సొసైటీ అక్రమాలపై అధికారులు స్పందించాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ ముదిరాజ్ సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై సంబంధిత అధికారులు స్పందించాలని ఆ గ్రామానికి చెందిన ముదిరాజు కులస్తులు కందుల రాజేశం, కందుల స్వామి, పోతర వేన మల్లేష్, పాతర వేనస్వామి లు అన్నారు. మంగళవారం వారు విలేకరుల సమావేశము లో మాట్లాడుతూ ముదిరాజ్ సొసైటీలో అక్రమాలు జరిగాయంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందన్నారు. న్యాయస్థానం నుంచి సంబంధిత అధికారులకు విచారణ చేపట్టాలని ఆదేశాలు ఉన్నప్పటికీ పట్టించుకోవడంలేదని వారు ఆరోపిం చారు. మత్స్యశాఖలోని ఓ జిల్లా అధికారి విచారించామని సొసైటీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని మాకు తప్పుడు నోటీసులు జారీ చేశారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై మత్స్యశాఖ జిల్లా అధికారి నరేష్ కుమార్ నాయుడు ను వివరణ కోరగా విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## టీబిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి

**- డాక్టర్ సంజనీస్ కుమార్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



టీబి ని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ఆ వ్యాధిని పూర్తిస్థాయిలో అరికట్ట వచ్చని డాక్టర్ సంజనీష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి ఛాంపియన్ ల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్, కూనారం, ఓదెల, కొలనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీబీ ని జయించిన ఛాంపియన్లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ సంజనీస్ మాట్లాడుతూ టీబి అంటువ్యాదని, ప్రారంభ దశలోనే దగ్గు తెమడ, జ్వరం, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉంటే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వెంటనే తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలలు మందులు ఉచితంగా ఇవ్వబడునన్నారు. సక్రమంగా మందులు వాడి ఎలాంటి భయాందోళనలు లేకుండా పౌష్టికాహారం తీసుకుంటే పూర్తిగా వ్యాధి తగ్గిపోతుందన్నారు. అనంతరం టీబీ వ్యాధి తగ్గిన వారి వివరాలను డాక్టర్లకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, టీబి నోడల్ నిర్వాకులు శ్రీనివాస్, వైద్య సిబ్బంది శ్రీనివాసు వినీత్, సుధాకర్, లక్ష్మణ్, టీవీ సూపర్వైజర్ శ్రీనివాస్. నోడల్ ఇండియా జిల్లా అడ్వైజర్లు కే, ప్రభాకర్, సిహెచ్ వాసవచారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించిన భారత రాజ్యాంగం

**- ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించిన భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు అన్నారు. ఆర్జీ-3 జీఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ముందుగా ఉద్యోగుల ఒదరూ రాజ్యాంగ ప్రవేశికను చదివారు. దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా 2015 నుండి ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుం టున్నామని ఆయన అన్నారు. 1950, జనవరి 26 నుండి రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకువచ్చారన్నారు. ప్రజలే పాలకులుగా రూపు దిద్దుకున్న మన భారత దేశానికి ఒక దశ, దిశ కల్పించడం కోసం రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని మనం మరిచిపోలేమన్నారు. వారు దేశంలోని భిన్న నాగరికతలు, భిన్న మతాలు, కులాలు, ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.ఆర్. సి.రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాసరావు, ఏరియా ఇంజనీర్ వై.వి. శేఖరబాబు, విభాగాధిపతులు కాలేపు చంద్రశేఖర్, పి.రాజా రెడ్డి, బి.సుదర్శనం, కనవెన.ఐలయ్య, బి.వి.సత్యనారాయణ, ఆర్.రాజేశ్వరి, అధికారులు కోల శ్రీనివాస్, గుర్రం శ్రీహరి,వడ్లకొండ సునీల్ ప్రసాద్, పి.రాజేశం, మతిన్ హుస్సేన్, విక్రమ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంథని ఎస్సీ బాలికల వసతి గృహం ఔట్సోర్సింగ్ వర్కర్ ను విధుల నుండి తొలగించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్**

**సూర్య మంథని**



మంథని మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్ మల్లమ్మ పదో తరగతి అమ్మాయికి మాయ మాటలు చెప్పి నగ్నంగా పూజలు చేస్తే డబ్బులు వస్తాయని చెప్పి స్కూలు నుంచి తన రూముకు నేరుగా తీసుకొని వెళ్లి మరొక వ్యక్తిని పిలిపించి, వీడియో కాల్ మాట్లాడించి అమ్మాయిని భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. ఇట్టి విషయంపై తల్లిదండ్రులు విషయం తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై వెంటనే స్పందించి మల్లమ్మ అనే ఔట్సోర్సింగ్ వర్కర్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ స్వప్న కు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, విద్యార్థి సంఘం నాయకులు కడారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాటిల్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా క్యాటిల్ షెడ్ నిర్మాణానికి ఎంపీడీవో రామ్మోహన చారి మంగళవారం భూమి పూజ చేశారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను, గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాటి గోవర్ధన్, ఏపీఓ మంజుల, జేఈ కృష్ణస్వామి,గ్రామపంచాయతీ కార్యదర్శి శంకర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆసంపల్లి శ్రీను, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సోలార్ విద్యుత్తును నిల్వ ఉంచడనికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం

- పైలెట్ ప్రాజెక్ట్ గా ఒక మెగావాట్ ప్లాంట్
- ఏడాదికి రూ.1.6 కోట్ల విలువైన సోలార్ సద్వినియోగం
- ప్రయోగాత్మకంగా మందమర్రి సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు
- సింగరేణి సీఎండీ నేనావత్ బలరామ్ వెల్లడి



**సూర్య, సెంటినరీ కాలనీ**

సోలార్ విద్యుత్ సద్వినియోగం, పొదుపు చర్యల్లో భాగంగా సింగరేణి సంస్థ మరో వినూత్న ఆవిష్కరణకు శ్రీకారం చుట్టింది. మందమర్రి సోలార్ ప్లాంట్ లో పగటిపూట ఉత్పత్తి జరిగి, వినియోగం తర్వాత ఇంకా మిగిలిన సోలార్ విద్యుత్ ను వృథాగా పోనీయకుండా బ్యాటరీలో నిలువ చేసే "బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను" పైలెట్ ప్రాజెక్ట్ గా ఏర్పాటు చేస్తోంది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ నునావత్.బలరామ్ ఈ వినూత్న పద్ధతికి సంబంధించిన వివరాలను ఒక ప్రకటనలో తెలియజేశారు. మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ లో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపడుతున్న ఒక మెగా వాట్ నిలువ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ పద్ధతి వల్ల నెలకు రూ. 13 లక్షల విలువైన(ఏడాదికి రూ.1.6కోట్ల) సోలార్ విద్యుత్ వృథా కాకుండా సద్వినియోగం కానున్నదని తెలియజేశారు. ఈ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతం అయితే మరో రెండు మెగా వాట్ల సామర్థ్యం గల సిస్టమ్ లను ఇక్కడ ఏర్పాటు చేయనున్నామని, తద్వారా నెలకు దాదాపు 40 లక్షల రూపాయల (ఏడాదికి రూ.4.8కోట్ల) విలువైన సోలార్ విద్యుత్ సద్వినియోగం అవుతుందని ఆయన పేర్కొన్నారు. మందమర్రిలో సింగరేణి సంస్థ తన గనుల విద్యుత్ అవసరాల నిమిత్తం 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను 2021 లో ఏర్పాటు చేసుకుంది. సొంత అవసరాల కోసం ఏర్పాటు చేశారు కనుక దీనిని "ఇన్ హౌస్ క్యాప్టివ్ ప్లాంట్" గా పేర్కొనడం జరుగుతుంది. ఈ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలలో ఉన్న మొత్తం 11 భూ గర్భ గనులు, 4 ఓపెన్ కాస్ట్ గనులు, తదితర పారిశ్రామిక అవసరాలకు వినియోగిస్తూ వస్తున్నారు. ఈ ప్లాంట్ ద్వారా రోజుకు సగటున ఒక లక్ష 34 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా దీనిలో సుమారు ఒక లక్ష 14 వేల యూనిట్ల విద్యుత్ ను కంపెనీ వినియోగిస్తుంది. కానీ ఇంకా మిగిలి ఉన్న సుమారు 20 వేల యూనిట్ల విద్యుత్ ను మాత్రం వినియోగించలేకపోతుంది. మధ్యాహ్నం వేళ కార్మికులకు భోజన విరామ సమయం ఉండడం, యంత్రాలు కూడా విశ్రాంతిలో ఉండటం వలన ఈ విద్యుత్‌ను వాడలేకపోతు న్నారు. ఫలితంగా ఈ విద్యుత్ స్థానిక సబ్ స్టేషన్ ద్వారా తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్) కు ఉచితంగా అందజేయాల్సి వస్తుంది. ఇన్ హౌస్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్ ద్వారా ఈ మిగులు విద్యుత్ రాష్ట్ర విద్యుత్ శాఖ లైన్లలో కలుస్తుంది. కనుక దీనికి డిస్కమ్ వారు ఎటువంటి ఛార్జీలు చెల్లించకుండా ఉచిత విద్యుత్తుగా పరిగణిస్తూ వాడుకుంటు న్నారు. ఈ విధంగా గ్రిడ్కు ఉచితంగా వెళ్లిపోతున్న 20 వేల యూనిట్ల సోలార్ విద్యుత్ ను సద్వినియోగం చేయాలన్న ఉద్దేశంతో సింగరేణి సంస్థ దీనిని నిలువ ఉంచుకొని, తిరిగి అవసర మైనప్పుడు వినియోగించుకునే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం (బి.ఈ.ఎస్.ఎస్.) ను ఇక్కడ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవతో ఈ సిస్టం ఏర్పాటులో అనుభవం ఉన్న కంపెనీలను ఆహ్వానించడం జరిగింది. వీటిలో కాన్పూర్ కు చెందిన మెస్సర్స్ మార్స్ ఇండియా యాంటేనాస్ అండ్ ఆర్ ఎఫ్ సిస్టమ్స్ అనే ప్రైవేటు కంపెనీకి పైలెట్ ప్రాజెక్ట్ గా ఒక మెగావాట్ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు పనిని అప్పగించారు. మరి కొద్ది రోజుల్లో ఈ సిస్టం ఇక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఏర్పాటైతే మధ్యాహ్నం పూట వృథా అవుతున్న సోలార్ విద్యుత్ లో ఒక మెగావాట్ సామర్థ్యం గల విద్యుత్ ను బ్యాటరీ ఎనర్జీ సిస్టంలో నిలువ ఉంచి, రాత్రివేళ సింగరేణి అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ విధంగా నెలకు రూ.13 లక్షల విలువైన సోలార్ విద్యుత్‌ను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంది. ఇది విజయవంతం అయితే మరో రెండు మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఇక్కడ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక మెగావాట్ (బి.ఈ.ఎస్.ఎస్.)కు దాదాపు 2.5 కోట్లు ఖర్చు అవుతుండగా.. మూడు మెగావాట్ల ప్లాంట్లకు అయ్యే వ్యయం దాదాపు రూ.7.5 కోట్లుగా అంచనా. సోలార్ విద్యుత్ సద్వినియోగం ద్వారా ఈ ఖర్చు రెండు సంవత్సరాల లోపే తీరినున్నది. సొంత సోలార్ ప్లాంట్ తో నెలకు నాలుగు కోట్ల రూపాయలు ఆదా మందమర్రి ఏరియాలో సింగరేణి సంస్థ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయక ముందు శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలలో గల 15 గనుల అవసరాలకు నెలకు 13 కోట్ల రూపాయల విలువైన విద్యుత్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ నుండి కొనుగోలు చేస్తుండేది. కాగా 2021 ఏప్రిల్ 17 తేదీన 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన తరువాత నుండి నెలకు కేవలం 9 కోట్ల రూపాయల కరెంటు బిల్లులు మాత్రమే చెల్లిస్తుంది. అంటే సోలార్ ప్లాంట్ వల్ల నెలకు నాలుగు కోట్ల రూపాయల ఆదా చేకూరింది. ఇప్పుడు ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం విజయవంతం అయితే మరో రూ.4.8 కోట్ల ఆదా చేకూరనుంది. సోలార్ విద్యుత్ సద్వినియోగానికి, పొదుపుకు సంస్థ ఛైర్మన్ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలనిస్తున్నాయి.

## సొసైటీ అక్రమాలపై అధికారులు స్పందించాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ ముదిరాజ్ సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై సంబంధిత అధికారులు స్పందించాలని ఆ గ్రామానికి చెందిన ముదిరాజు కులస్తులు కందుల రాజేశం, కందుల స్వామి, పోతర వేన మల్లేష్, పాతర వేనస్వామి లు అన్నారు. మంగళవారం వారు విలేకరుల సమావేశము లో మాట్లాడుతూ ముదిరాజ్ సొసైటీలో అక్రమాలు జరిగాయంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో న్యాయస్థానాన్ని ఆశ్ర యించడం జరిగిందన్నారు. న్యాయస్థానం నుంచి సంబంధిత అధికారులకు విచారణ చేపట్టాలని ఆదేశాలు ఉన్నప్పటికీ పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. మత్స్యశాఖలోని ఓ జిల్లా అధికారి విచారించామని సొసైటీ లో ఎలాంటి అక్రమాలు జరగలేదని మాకు తప్పుడు నోటీసులు జారీ చేశారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై మత్స్యశాఖ జిల్లా అధికారి నరేష్ కుమార్ నాయుడు ను వివరణ కోరగా విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యా లయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళ వారం రోజు ఉదయం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్, నగరపాలక సంస్థ వివిధ విభాగ అధికారులు, ఉద్యోగులు అందరితో కలిసి భారత సంవిధానం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, ఏసీపీ వేణు, డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలని

## మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

**సూర్య గంభీరావుపేట**




మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ ఎంఈఓ తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాల ముందు మంగళవారం రోజున నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిడ్ డే మీల్స్ జిల్లాప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న బిల్లుల వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉండడం వలన అప్పులు చేసి పిల్లలకు నాణ్యమైన భోజనం పెడుతున్నామని, మెస్ ఛార్జీలు పెంచక మూడు సంవత్సరాలు అవుతుందని ప్రభుత్వాలు మాత్రం ఒకే సంవత్సరంలో నిత్యవసర సరుకులు మూడుసార్లు ధరలు పెంచడం జరిగిందని ధరలు పెరగడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికుల నెత్తిన భారం పడిందని ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించి నిత్యవసర సరుకులు, గ్యాస్ సిలిండర్ ప్రభుత్వమే సప్లై చేయాలని ఎన్నికల మేనిఫెస్టోలో 10000 జీతం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. డిసెంబర్ 10 -11 తేదీలలో టోకెన్ సమ్మకు వెళుతున్నామని మధ్యాహ్న భోజన కార్మికులకు డ్రెస్ కోడ్ అమలు చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల జాతరకు భూమి పూజ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రం లో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పనుల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతు తుమ్మ దేవవరం 80,000 రూపాయలతో పశువుల పాక మంజూరు కాగా ఇట్టి పాకకు భూమి పూజ చేసిన నాయకులు.రాజ్యాంగ దివస్ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మి నారాయణ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉత్తమ మల్టీపర్పస్ కార్మికులకు సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వేల్మల స్వరూప తిరుపతిరెడ్డి,ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్,డిఆర్డిఓ శేషాద్రి,ఏపీడిఓ కోర నరసింహులు,ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీఓ మీర్జా,కాంగ్రెస్ నాయకులు లక్ష్మీరాజం, ప్రతాపరెడ్డి, బాలసాని శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, పొన్నం లక్ష్మణ్, కవటి మల్లేశం, సుధాకర్, ఎల్లయ్య, ఈజీఎస్ అధికారులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏ75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహణ

**సూర్య గంభీరావుపేట**



రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగం దినోత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ, మన రాజ్యాంగం రచించడానికి కమిటీ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాల పాటు చర్చించి 1949 నవంబర్ 26న తుథి రాజ్యాంగం ఆమోదించబడిందని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి గొప్ప రాజ్యాంగంను బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారని అన్నారు. 2015సంవత్సరం నుంచి రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారిందని అన్నారు.2 సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్యాల రాజవిర్, గన్నె నాగరాజ్, దోశల ఉపేందర్, బండ నవీన్, బూదయ్య, దోశల శంకర్, సుదర్శన్, రాజ నర్సయ్య, రాజు, అనిల్, శివకుమార్, శంకర్, బండ శంకర్, లక్కం బాబు పాల్గొన్నారు.

## సింగరేణిలో డిసెంబర్ 9 నుంచి 55వ రక్షణ పక్షోత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో డిసెంబర్ 9వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడానికి యజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25వ తేదీ నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు యాన్యువల్ సేఫ్టీ పక్షోత్సవాలు-2023 నిర్వహించాలని మొదట నిర్ణయించారు. కాగ అనివార్య కారణాల వల్ల డిసెంబర్ 9వ తేదీకి మార్చడం జరిగింది.ఈ మేరకు యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. 55వ రక్షణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచింది. 22 భూగర్భ గనులు, 17 ఓపెన్ కాస్ట్ లు, టీఎస్ జన్ కో ఓపెన్ కాస్ట్, సిహెచ్ పిలు, ఏరియా వర్క్ షాప్, 132 కెవి సబ్ స్టేషన్, సోలార్ ప్లాంట్ లు, కాలనీలు, ఎంవిటిసి లు, హాస్పిటల్స్, సాండ్ స్టోయింగ్‌లలో ఈ ఉత్సవాలు నిర్వహించాలని సూచించింది. అన్ని ఏరియాలను మూడు విభాగాలుగా విభజించి ప్రత్యేక కమిటీల ద్వారా రక్షణ అధికారుల బృందం తనిఖీలు నిర్వహిస్తుంది. మొత్తం 67 ప్రైజ్‌లు ఇస్తారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్రిడ్జ్ లు, కుర్చీలు అందజేత

**సూర్య-సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బూడిద శరిష్మా- ప్రియ తమ్‌ల వివాహన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ జెడ్పిహెచ్ఎస్ (బాలుర) పాఠశాలకు 52 వేల రూపాయల విలు వ గల 2 వాటర్ ఫ్రిడ్జ్‌లు, ఉపాధ్యాయ సిబ్బందికి 10 కుర్చీలను మంగళవారం పాఠశాలకు అందజేసి బూడిద శరిష్మా- ప్రియతమ్ దంపతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమిరిశెట్టి శారద, ఉపాధ్యాయులు, సిబ్బంది నూతన దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, బూడిద అంజలి- స్వామి, దొడ్ల సందీప్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ 75వ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారత రాజ్యాంగ 75 వ దినోత్సవ వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా జరిగినాయి. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి మరియు నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి మానకొండూరు శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ, చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, కరీంనగర్ నియోజకవర్గ బాధ్యులు పురుమల్ల శ్రీనివాస్ హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్య నారాయణ గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఏర్పడి నేటికీ 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నేడు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, ఈశాన్య రాష్ట్రాలు సమగ్రంగా, సమైక్యంగా, ప్రజాస్వామ్య యుద్ధంగా, ఉన్నాయంటే అది భారత రాజ్యాంగం వల్లే, ప్రజాస్వామ్యం ప్రొఢవిల్లుతూ ఉంది అంటే ప్రజలకు ప్రాథమిక హక్కులు కలుగుతున్నాయి అంటే అది భారత రాజ్యాంగం కల్పించిన ఘనత వల్లే అని, ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రం భారత రాజ్యాంగం పుణ్యమే, భారత రాజ్యాంగాన్ని దళితుడు రాశాడని రాజ్యాంగాన్ని మారుస్తామని కొన్ని దుష్టశక్తులు ప్రజాస్వామ్యం ప్రొఢవిల్ల కుండా అడ్డుకోవాలని చూస్తున్నాయని, ప్రజాస్వామ్యం పదిలంగా ఉండాలన్న, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉండాలన్న, అందరం సమైక్యంగా ఉండి పోరాడాలని, రాజ్యాంగ వ్యతిరేక శక్తులను కుయుక్తులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరివి అరుణ్ కుమార్ బానోతు శ్రావణ్ నాయక్ గడ్డం విలాస్ రెడ్డి మడుపు మోహన్ అబ్దుల్ రహమాన్ వెన్న రాజమల్లయ్య గుండాటి శ్రీనివాస్ రెడ్డి అహమ్మద్ అలీ మొరంపల్లి రమణారెడ్డి కాడే శంకర్ హర్ష మల్లేశం సరిల్ల ప్రసాద్ గంట కళ్యాణి శ్రీనివాస్ సలీముద్దీన్ దండి రవీందర్ కర్ర రాజ శేఖర్ దన్ను సింగ్ ఏగ్రా జీడి రమేష్ షహేన్నా గణపతి మంద మహేష్ కుర్ర పోచయ్య దీకొండ శేఖర్ మాదాసు శ్రీని వాస్ బత్తుల రాజకుమారు వెన్నం రజిత రెడ్డి యనమల మంజుల నూనె గోపాల్ రెడ్డి పర్వత మల్లేశం ఆమెర్ వంగల విద్యాసాగర్ కల్వల రామ్ చందర్ పద్మ హసీనా నాగుల సతీష్ నాగుల శివ కుంభాల రాజకుమార్ స్వప్న శ్రీ కోడూరు పరుశురాములు పోరండ్ల రమేష్ ముల్కల యువన కవిత హాజీ తంగేళ్ల కిరణ్, పరదాల లింగమూర్తి జ్యోతి రెడ్డి తిట్ల ఈశ్వరి గడ్డం హైమద్ కుమ్మెర రవీందర్ రెడ్డి ఇమ్రాన్ గడ్డం శ్రీరామ్ హస్త పురం తిరుమల హస్తపురం రమేష్ సముద్రాల అజయ్ మామిడి సత్యనారాయణ రెడ్డి కీర్తి కుమార్ అక్బర్ పాల్గొన్నారు.

# అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో "కలానిధి" సినిమా క్లబ్ ప్రారంభం

## - విద్యార్థుల సృజనాత్మకతను పెంచే కొత్త ఆలోచన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ గర్వంగా కలానిధి క్లబ్ ను ప్రారంభించింది, ఇది సినిమా చరిత్రను అన్వేషించడానికి విద్యార్థులను ఉత్తేజకరమైన ప్రయాణంలో తీసుకెళ్లే ఒక ప్రత్యేక సినిమా క్లబ్. ఈ క్లబ్‌ను అధికారికంగా ఈ రోజు పోస్టర్ విడుదలతో ప్రారంభించారు, ఇది మన విద్యార్థులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని అందించడానికి మొదలైంది. ఈ క్లబ్, సినిమా కళ, సినిమా చరిత్ర మరియు దాని సాంస్కృతిక ప్రభావాన్ని విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు, సినిమా ప్రదర్శనలు, చర్చల ద్వారా తెలియజేయడమే లక్ష్యంగా ఉంది. ఈ క్లబ్ పోస్టర్ విడుదల అనేది మరింత ముఖ్యమైన ముందడుగు, అలాగే విద్యార్థులు త్వరలో విడుదల అయ్యే టీజర్ ద్వారా సినిమాల ప్రపంచాన్ని తెలుసుకునే ఉత్సాహంలో ఉన్నారు. డైరెక్టర్ అనుదీప్ సొగని ఈ క్లబ్ సభ్యులు, క్లబ్ ఇన్‌చార్జ్ ఉపాధ్యాయురాలు చేసిన కష్టపడి పనిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కలానిధి క్లబ్ మన విద్యార్థులకు సినిమాల విభిన్న ప్రపంచాన్ని అన్వేషించడానికి ఒక వేదికను అందిస్తుంది, ఇది సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనలను మరియు సాంస్కృతిక అవగాహనను పెంపొందిస్తుంది. ఈ క్లబ్ ప్రారంభంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరినీ అభినందిస్తున్నాను. దీనికి విజయవంతమైన ప్రయాణాన్ని ఎదురు చూస్తున్నాను అని ఆయన అన్నారు. ప్రిన్సిపల్ మాధురి శ్వేత విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతూ, ఇది మన విద్యార్థులకు సినిమా మ్యాజిక్‌ను కనుగొనడానికి, దానినుంచి నేర్చుకోవడానికి మరియు సృజనాత్మకంగా పెరిగేందుకు గొప్ప అవకాశం. మరిన్ని అన్వేషణలను కొనసాగించండి. ఈ అద్భుతమైన కార్యక్రమం ద్వారా పూర్తి ప్రయోజనం పొందండి అని అన్నారు. ఈ క్లబ్ మన పాఠశాలకు అందించనున్న సజీవమైన కార్యకలాపాలు, చర్చలకు మేము ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాము అని అన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అందించిన ఎస్ఐ

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కొంపెల్లి సతీష్ అనే జర్నలిస్ట్ కొద్ది రోజుల క్రితం వృత్తిలో భాగంగా ఎల్ఎండి లోని ఎమ్మెల్యే క్యాంపు పరిసర ప్రాంతంలో పని ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళ్లే క్రమంలో తన మొబైల్ ఎక్కడో మిస్ అవ్వగా ఎంత వెతికిన ఆచూకీ లభించకపోవడంతో వెంటనే ఎల్ఎండి పోలీస్ స్టేషన్‌లోని ఎస్ఐ ప్రమోద్ రెడ్డికి ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు పొందు పరుస్తూ దరఖాస్తు చేయగా ఫోన్ లభ్యం కావడంతో ఈరోజు బాధితుడు సతీష్ కు ఎల్ఎండి ఎస్సై వివేక్ తిరిగి అతనికి అందించారు. ఈ సందర్భంగా సతీష్ ఎస్సై వివేక్, కానిస్టేబుల్ పాషా, తెలంగాణ పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర

**సూర్య, ఇల్లందకుంట**



ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇల్లందకుంట మండలంలోని కనగర్తి, లక్ష్మాజిపల్లి, మల్యాల గ్రామాలలో జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి వడ్లకొండ అనిల్ కుమార్ బృందం వారు పాటల ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో ఆవునూరి కోమల, మహాదేవుని శ్రీధర్, ఎర్ర సురేష్, రావుల తిరుపతి, దొగ్గల శ్రీధర్, దొగ్గల రాజు, ఎండి నిజాముద్దీన్, రావుల సాయికుమార్, కొంకట తిరుపతి, ఎండి ఆసియా, పోతరవేణి పద్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ బాలికల జూనియర్

# కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## - ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్ విద్యాధికారి జి. జగన్మోహన్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల యందు జిల్లా ఇంటర్ విద్యాధికారి జి. జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగానికి, అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం కల్పించిందని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరిగే వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ. నిర్మల, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

### సి.సి రోడ్డు పనులను ప్రారంభించిన

# కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలోని రజ్వీచమన్ కాలనీలో ప్రధాన రహదారిని MGNREGS నిధుల ద్వారా ఏర్పాటు చేయనున్న సి.సి రోడ్డు పనులను కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినారు. ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల మైనారిటీ అధ్యక్షులు శైబాజ్ ఉల్ల ఖాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ షాహనవాజ్ ఉద్దీన్, మాజీ ఎంపీటీసీ బద్రున్నిస పాషా, మాజీ వార్డు మెంబర్ అయేషా వజిద్, సర్వర్, సలీం, హాజీ, నవాబ్, బద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె

# భూపతిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి సతీమణి, రాచకొండ పోలీస్ కమిషనర్ గొట్టె సుధీర్ బాబు తల్లి అయిన దివంగత గొట్టె శాంత ఇటీవలే మరణించినందున మంకమ్మతోటలోని గొట్టె భూపతి నివాసంలో గొట్టె భూపతిని, గొట్టె సుధీర్ బాబుని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. గొట్టె శాంత మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తన రాజకీయ జీవితంలో మాజీ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావుతో ఉన్నటువంటి అనుబంధాన్ని మాజీ ఎంపీ గొట్టె భూపతి మంత్రి శ్రీధర్ బాబుతో గుర్తు చేసుకొని మాట్లాడారు. మంత్రి తో పాటు పరామర్శించిన వారిలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్, ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

### రాష్ట్రంలోనే చొప్పదండి

# నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలుపుతా

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చొప్పదండి మండలంలోని చాకుంట గ్రామంలో 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం, మరో 20 లక్షలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం మొత్తం 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న పనులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంగళవారం భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి జనరంజక పాలన సాగిస్తూ సంవత్సరం పూర్తి కావస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిలో వేగం పెంచడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ పురం రాజేశం, మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన నాగిడి (బతుకమ్మ), దేశాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ (నల్ల పుల్లారెడ్డి), నర్సింగా పూర్ గ్రామానికి చెందిన వంగల సమ్మిరెడ్డి మంగళవారం మరణించారు. కాగా అంతిమయాత్రలో కొమ్మిడి రాకేష్ రెడ్డి పాల్గొని వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రూరల్ మండలం నాగునూర్ వద్దు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇళ్ళంతకుంట మండలం సోమారం పేట గ్రామానికి చెందిన దుద్దెడ నరేందర్ (34)అను వ్యక్తి దుర్మరణం చెందారు. పోలీసుల వివరాల ప్రకారం సోమవారం రాత్రి వృత్తిరీత్యా నగునూర్ నుండి కరీంనగర్‌కు బైక్ పై వస్తున్న క్రమంలో నేను నుండి మరోక బైక్ పై వస్తున్న వ్యక్తి వెనుక నుండి ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలై ఘటన స్థలంలోనే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గా మాత గుడికి బోరు, మోటార్ మంజూరు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని సమ్మక్క సారాలమ్మ గద్దెలు, నూతనంగా నిర్మించిన దుర్గా మాత గుడి వద్ద బోరు బావి, మోటార్ ఏర్పాటు కోసం సమ్మక్క సారాలమ్మ జాతర ఉత్సవ కమిటీ కార్య నిర్వాహకులు చీకట్ల లచ్చయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బోర్, మోటార్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా తమ విన్నపంపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కు లచ్చయ్య కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇందుకు సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ పురం రాజేశం, మాజీ ఎంపీపీ వొళ్ళాల కృష్ణహరిలకు ధన్యవాదాలు తెలిపారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్- జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా బరోసా కల్పించాస్తూ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. వార్షిక తనిఖీ లో భాగంగా మంగళవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5%ం% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క



డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుక ుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాళ్ళపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు.

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, సి.ఐ కృష్ణ రెడ్డి , ఎస్సైలు సదాకర్, దత్తాత్రి ,కుమారస్వామి , సతీష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల హస్తకళలను ప్రోత్సహించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వివిధ పాఠశాలల్లో, కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో విద్యార్థులు తయారు చేస్తున్న హస్తకళ వస్తువులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు.మెప్మా, ఐకెపి, మహిళా ప్రాంగణం, కేజీబీవీ అధికారులతో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులు తయారు చేసే హస్తకళల పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తయారుచేసిన



హస్తకళలకు సంబంధించిన ఎగ్జిబిషన్ ని త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు అందమైన కళాకృతులను తయారు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తయారు చేసే జ్యువెలరీ, డెకరేషన్ వస్తువులు, డోర్ మ్యాట్లు, కాగితంతో తయారు చేసే కళాకృతులు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. వీటిని మార్కెటింగ్ చేసేందుకు ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. దీనివల్ల విద్యార్థులకు భవిష్యత్తులో వస్తువుల ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి విషయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ వేణుమాధవ్, డిసి స్వరూప రాణి, మహిళా ప్రాంగణం మేనేజర్ సుధారాణి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, డీ.ఎం.సీ శ్రీవాణి పాల్గొన్నారు.

# సొంత ఊరికి.... కొంత మేలు...

## - కోరుట్ల పేటలో 'మురుగు' సమస్య పరిష్కారం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

తాను పుట్టిన ఊరు కోరుట్ల పేటలో తిరిగిన వాడల్లో మురుగు కాల్వల నీరు ఇండ్ల ఆవరణ ల్లో వచ్చి చేరి రోగాల పాలవుతున్న తీరును తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే తన వంతు బాధ్యతగా పరిష్కారం చూపగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు కాలనీల మురుగు కాల్వల నీరు చివరగా, దిగువ ప్రాంతమైన ఎస్సీ కాలనీల నుంచి వెల్లేది. దీంతో కాలనీలోని పలు ఇండ్ల ఆవరణాలు దుర్గంధపూరితమైన చెత్త చెదారం నిండి ఉండేది ఈ కారణంగా దోమల బెడద ఎక్కువ అయ్యి టైఫాయిడ్, మలేరియా విష జ్వరాల బారినపడి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉండేది. ఈ సమస్యను మాజీ సర్పంచ్ దేవానందంతో కలిసి కాలనీవాసులు సత్యం దృష్టికి తీసుకెళ్లారు. తాను చొరవ చూపి రూ.12 లక్షలు మంజూరు చేయించారు. కాలనీలోని ప్రతి వాడలో మురుగు కాల్వల నిర్మాణం శరవేగంగా పూర్తి చేశారు. అలాగే గ్రామస్తులందరి కోసం రూ. 3 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తున్నట్లు గ్రామస్తులకు తెలిపారు. ఆ పనులు కూడా సబ్ స్టేషన్ వద్ద శరవేగంగా నడుస్తున్నాయి. తమ గ్రామా నికి బాధ్యతగా సేవలందిస్తున్న ఎమ్మెల్యే సత్యంను మురుగు కాలువలు చేపట్టినందుకు దళిత కాలనీ వాసులు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజ్యాంగ దినొత్సవం పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగానికి సంబంధించిన ప్రతిజ్ఞను సిబ్బంది, అధికారులతో జిల్లా కలెక్టర్ చేయించారు. బ్రీటీష్ వారు 200 కు పైగా సంవత్సరాలు భారతదేశాన్ని పాలించిన తరువాత మనకు స్వాతంత్ర్యం లభించిందని, మన రాజ్యాంగం రచించడానికి కమిటి ఎర్పాటు చేసి రెండు సంవత్సరాల పాటు చర్చించి 1949 నవంబర్ 26,న తుది రాజ్యాంగం ఆమోదించబడిందని తెలిపారు.ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశమైన భారతదేశానికి గొప్ప రాజ్యాంగంను అందించారని అన్నారు. 2015 సంవత్సరం నుంచి రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారిందని, దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు, న్యాయనిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారని,2సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందిందనీ పేర్కొన్నారు. సి.పి.ఓ. శ్రీనివాసా చారి, డి.పి.ఆర్.ఓ.వి.శ్రీధర్, ఉపాది కల్పనాధికారి రాఘవేందర్, మున్సిపల్ కమిషనర్ లావణ్య, కలెక్టరేట్ ఏ.ఓ.రామ్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు జావేద్ అహ్మద్, శ్రీకాంత్, పుష్పలత, షరీఫ్, వేణు, ప్రవీణ్, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలు నివారించండి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సూర్య తంగళ్ళపల్లి**

జిల్లెళ్ళ వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్జిల్లాకు వచ్చే అనుమానిత వాహనాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన, ర్యాష్ డ్రైవింగ్ చేసే



వాహనాలను గుర్తించేం దుకు వీలుగా ఈ ఆటోమేటిక్ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇదివరకే నేతన్న చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ వద్ద అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,దానితో పాటుగా జిల్లా సరిహద్దుల్లో (జిల్లెళ్ల, గంబిరావుేఎట, రుద్రంగి, కోదురుపాక) ఆధునిక ఆటోమేటిక్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తద్వారా వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించిన, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ ర్యాష్ డ్రైవింగ్ చేసిన, అనుమానిత వాహనాలు వచ్చిన ఈ ఆటోమేటిక్ సిసి కెమెరాల ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు. వీటి ఆధారంగా నిబంధనలు ఉల్లఘి ంచిన వాహనాలు,అనుమానిత వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధ నలు పాటించాలని,ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామ న్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ మొగిలి,ఎస్.ఐ రామ్మోహన్,సిబ్బంది ఉన్నారు.

# కరీంనగర్ కమీషనరేట్ లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో మంగళవారంనాడు రాజ్యాంగ దినోత్సవ సందర్బంగా అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయకుమార్, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సిబ్బంది అంతా రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్బంగా అడిషనల్ డీసీపీ రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ జానీమియా , శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు మినిస్టీరియల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు ట్యాంపరింగ్ అసాధ్యం

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఈ.వి.ఎం లను ట్యాంపరింగ్ చేయడం అసాధ్యం అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందని జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల వ్యవస్థలో ఈ.వీ.ఎం స్థానంలో తిరిగి బ్యాలెట్ పేపర్ ఓటింగ్ నిర్వహించాలన్న ప్రజా హిత వాజ్య పిటిషన్లకు సమాధానం ఇస్తూ అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టి వేసిందని కలెక్టర్ తెలిపారు.



# అగ్ని ప్రమాదానికి గురైన ఏఎస్సై చికిత్స పొందుతూ మృతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్లోని సీసీఆర్బి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై టి.రామస్వామి ఈ నెల 17వ తేదీ ప్రమాదవశాత్తు ఇంట్లో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. దురదృష్టవశాత్తు తొమ్మిది రోజుల అనంతరం చికిత్స పొందుతూ మంగళవారంనాడు ఉదయం ఆయన మృతి చెందారు.



# మండలంలో సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలంలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రామకృష్ణాపూర్ ఒర్రెపై 62 లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణం, అంబేద్కర్ చౌరస్థ నుండి హనుమాన్ ఆలయం మీదుగా ఇందిరాచౌక్ వరకు 1కోటి 50లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వర్షకాలం వచ్చిందంటే రామకృష్ణాపూర్ పల్లె ప్రజలు, రైతులు చాలా ఇబ్బందులు పడేవారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటా ప్రకారం మీలో ఒకడిగా ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. రామకృష్ణాపూర్ ఒర్రెపై కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో పల్లె ప్రజల



కోరిక నేడు నెరవేరిందన్నారు. నియోజకవర్గంలో నేడు 13 కోట్ల 40లక్షల రూపాయలతో ఈరోజున శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రుద్రంగి గ్రామంలో పుట్టిన వాడిగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామన్నారు. మొన్నటి రోజున వేములవాడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండల కేంద్రంలో 42 కోట్లతో ఏటీసీ సెంటరు శంకుస్థాపన చేశారన్నారు. ఏటీసీ సెంటర్ ఏర్పాటుతో విద్యార్థులకు నైపుణ్యం పెంపొందించుకొని వారి భవిష్యత్తుకు ఎంతో తోడ్పాటు ఉంటుందన్నారు. గత గడిచిన 11 నెలలుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ఈ ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నానన్నారు. వేములవాడ నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ భూమేష్, డీఈ పవణకుమారి, ఎంపీడీఓ నటరాజ్,ఎఈ మనోహర్, ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, దేవస్థాన కమిటీ చైర్మన్ కొమిరె శంకర్ నాయకులు సామ మోహన్ రెడ్డి, తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, గండి నారాయణ, బైరి గంగ మల్లయ్య, మాడిశెట్టి అభిలాష్, పిడుగు లచ్చిరెడ్డి, గుగ్గిళ్ళ వెంకటేశం, తర్రె లింగం, పూదరి మహిపాల్, నర్సిరెడ్డి, మహిపాల్ రెడ్డి, పల్లి గంగాధర్, ఎర్రం అరవింద్ దెయ్యాల శ్రీనివాస్, కట్కూరి దాసు, దాసరి గంగరాజం, రవీందర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పది జోడీల పవర్ లూమ్స్‌ను కుటీర పరిశ్రమగా గుర్తించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



పది జోడీలు ఉన్న పవర్ లుమ్ పరిశ్రమను కుటీర పరిశ్రమగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్డర్లు ఇవ్వాలని కాటన్ పవర్ లూమ్ వస్త్రోత్పత్తిదారుల సంఘం నాయకులు ప్రభుత్వం కోరారు. సిరిసిల్ల పాత బస్టాండ్ లోని చేనేత విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆసాములు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఈ సందర్భంగా గౌడ వాసు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి 10 జోడీలు కలిగిన ఆసామి బ్రతుకు భయంతో కాలాన్ని వెల్లదీసుకుని వస్తున్నాడని,సరైన ఉపాధి లేక దిన దినము గండముగా బ్రతుకులు కొనసాగిస్తున్నారని అన్నారు.పది జోడీలు కలిగిన ఆసామిని కుటీర పవర్‌లుమ్ పరిశ్రమగా గుర్తించి ఉచిత విద్యుత్ ను అందించాలని,ప్రభుత్వం ఇచ్చే ఆర్డర్లు వీరికే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ ప్రతాప్,గుండెల్లి రమేష్, గాజుల శంకర్,సించు ప్రకాష్,దుస మధు, మెరుగు రమేష్, జెలెందర్,చల్ల లక్ష్మీ నారాయణ, గాలి రాజేశం,గాజంగి భాస్కర్,అంబాల ఆంజనేయులు, కోడం బాలకిషన్,కోడం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 29 న జరిగే దీక్షా దివాస్‌కు భారీగా తరలి రావాలి

**- బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈనెల 29 తేదీన చేపట్టే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లా డుతూ పాదయాత్రలు, రహదారుల దిగ్బంధం, రాస్తారోకోలు, ఎన్నో నిరస నలతోనే ఉద్యమం జరిగిందని గుర్తు చేశారు.. దేశమే ఆచర్యపోయే విధం గా జరిగిన ఆనాటి ఉద్యమాన్ని గుర్తుచేసుకోవడానికే దీక్షా దివాస్ కార్యక్ర మం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ శ్రేణులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ రికవరీ చేసి బాధితుడికి అందజేసిన ఎస్సై

**సూర్య-కోరుట్ల**




కోరుట్ల పట్టణానికి చెందిన రాసబత్తుల అభిలాస్ అను అతను ఈనెల15న కోరుట్ల పట్టణ శివారులో ఫోన్ పోగొట్టుకున్నారు. ఈ మేరకు వెంటనే కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేసి గురువారం బాధితుడి అన్న అయిన మనిష్‌కి ఎస్సై S.శ్రీకాంత్ అందజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చని ఎస్ఐ తెలిపారు.

## ప్రజా పాలన విజయోత్సవాల పనులు ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండలంలోని 30 గ్రామాలలో కాటిల్ షెడ్స్ 17 గ్రామాలు, గొర్రెల షెడ్, 4, 9 గ్రామాలలో అమృత్ సరోవర్, ఎం ఐ ట్యాంకుల దగ్గర కూడా భారత రాజ్యాంగ ప్లెడ్జ్ నర్సరీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అందుగు లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులలో భాగంగా అమృత్ సరోవర్ ట్యాంకు దగ్గర రాజ్యాంగ భారత సంవిధానము చదివి వినిపించుట, పశువుల పాక నిర్మాణం పని ప్రారంభించారు. అలాగే ఈ సంవత్సరం ఉపాధి హామీ పనులలో భాగంగా ఎక్కువ పని దినాలు పూర్తిచేసిన వారికి, మొక్కలకు నీరు పోసే వారికి, గ్రామపంచాయతీ సిబ్బందికి జిపి స్పెషల్ ఆఫీసర్ కొప్పుల శ్రీనివాస్, మండల ఎంపీడీవో శ్రీనివాస్ చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్ బాబు, టెక్నికల్ అసిస్టెంట్ దివ్య, పంచాయతీ కార్యదర్శి, వివో ఏ, ఆశ వర్కర్, పాల్గొన్నారు.

## కెసిఆర్ సినిమాను తిలకించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



బుల్లితెర నటుడు జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేష్ స్వీయ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న కేశవ చంద్ర రమావత్ సినిమా మంగళవారం సిరిసిల్లలో విడుదల కాగా మొదటి షోను మున్సిపల్ చైర్పర్సన్ చిందం కళా చక్రపాణి ప్రారంభించారు. సిరిసిల్ల విమల్ థియేటర్లో మొదటి రోజు మొదటి షో కేసీఆర్ సినిమా విడుదల కాగా భారత రాష్ట్ర సమితి నాయకులు సందడి చేశారు. మున్సిపల్ చైర్పర్సన్ చిందం కళా చక్రపాణి,టిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి సినిమాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతం లంబాడి తండాలో ప్రారంభమైన ప్రేమ కథ చిత్రం పది సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని కెసిఆర్ ఏ విధంగా అభివృద్ధి చెందించాడో కళ్ళకు కట్టినట్లు ప్రజల ముందు ఉంచిన చిత్రం కేశవ చంద్ర రమావత్ అందరిని ఆకట్టుకుందని అన్నారు. తెలంగాణ రాకముందు మన పల్లెలు ఏ విధంగా ఉండే తెలంగాణ ఏర్పడ్డాక 10 సంవత్సరాల తర్వాత ఏ విధంగా మార్పు చెందాయో ఈ సినిమా ద్వారా ప్రజల అర్థమయ్యే విధంగా రూపొందించారని సంతోషం వ్యక్తం చేశారు.

## మూడు లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో ఉన్నటువంటి ఈశ్వరియ బ్రహ్మకుమారి చారిటీస్ వారి భవన నిర్మాణం కొరకు బీఆర్ఏస్ రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి నిధుల నుండి మంజూరైన 3 లక్షల రూపాయల విలువగల ప్రొసీడింగ్ పత్రన్ని చారిటీస్ సభ్యులకు అంది ంచిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, ఈకార్యక్రమంలో తాజమాజి సర్పంచ్అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాప్రజాపాలన విజయోత్సవాలు

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం గుమలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవలలో భాగంగా గుమలాపూర్‌లో ఉత్తమ పారిశుద్ధ కార్మికునికి, ఉపాది. హామీ కూలికి సన్మానం చేయడం జరిగింది. ప్రజాపాలన విజయోత్సవాల పనుల జాతరలో భాగంగా పశువుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్, గౌడ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగని శంకర్, నాయకులు కొత్తపల్లి శంకర్, సురకంటి అరుణ్ రావు, భూసం సతీష్,మంద వెంకటేష్, గంగ మల్లయ్య, కొక్కుల శ్రీనేష్, ఉపాధి హామీ ఫీల్డ్ ఆసిట్టంట్ రాజేందర్, గ్రామ కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని మేడిపల్లి ప్రాథమిక పాఠశాలలో టిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్.యూత్ మండల ప్రెసిడెంట్ పింజరి హరీష్. మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మేడిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చిట్యాల నాగమణి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పింజరి శివకుమార్, ముప్ప రవి, దేగం రాజశేఖర్, బాన్సువాడ రాజ్ కుమార్, బొబ్బిలి రాజ్ కుమార్, కథల పురం సుభాష్, కోట రాజశేఖర్, ప్రాథమిక పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకు గురవుతున్న రైతులు

**- అభ్యంతరాలు ఉంటే ఆర్డిఓ కార్యాలయంలో సంప్రదించాలి**

**- ఆర్డిఓ శ్రీనివాస్**

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని మూల రాంపూర్ గ్రామం గోదావరి నది ఒడ్డున నిర్మిస్తున్నసదర్ మార్ట్ బ్యారేజ్‌లో బ్యాక్ వాటర్‌లో భూమి ముంపుకు గురవుతున్న రైతులతో మంగళవారం రెవెన్యూ ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సంబంధిత రైతులతో ఇరు గ్రామాలలో ఏర్పాటైన సమావేశంలో మూలరాంపూర్ గ్రామంలో 21 మంది రైతులకు 16.04 ఎకరాలు కోమటి కొండాపూర్ 40 మంది రైతులకు గాను 36.39 ఎకరాలు బ్యాక్ వాటర్ లో ముంపుకు గురవుతున్న రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లో ఆర్డీవో కార్యాలయంలో అభ్యంతరాలను తెలపాలని ఆర్డీవో శ్రీనివాస్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్,ఇరిగేషన్ అధికారులు రమేష్, రేవంత్, పంచాయతీ సెక్రెటరీ సరిత తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఆచూకీ కనిపెట్టాలని ప్రవాసి ప్రజావాణిలో విజ్ఞప్తి చేసిన భార్య

**- గొల్లపల్లి మండలం దట్నూర్‌కు చెందిన రాసూరి రాజేందర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భార్య, తల్లి నుంచి ఖతార్ కు రూ.5 లక్షలు తెప్పించుకుని జాడలేని జగిత్యాల జిల్లావాసి రాసూరి రాజేందర్ ఆచూకీ కనిపెట్టి చెప్పాలని అతని భార్య సునీత ప్రవాసి ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. ఖతార్‌లో పని చేస్తూ జాడ తెలియకుండా పోయిన తన భర్త రాసూరి రాజేందర్ ఆచూకీ కనిపెట్టాలని అతని భార్య సునీత మంగళవారం హైదరాబాద్‌లో ప్రవాసీ ప్రజావాణిలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్‌కు విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట కాంగ్రేస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ఉన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూర్ కు చెందిన రాసూరి రాజేందర్ ఖతార్ లో తన ఉద్యోగం పోయిందని, మాల్టా దేశానికి వెళ్ళడానికి రూ.5 లక్షలు కావాలని తల్లిని, భార్యను కోరగా వారు అప్పుజేసి ఇండియా నుంచి ఖతార్ కు సొమ్ము బదిలీ చేశారు. డబ్బు ముట్టిన తర్వారా ఫోన్ స్విచాఫ్ చేసుకున్నాడని, గత ఆరు నెలలుగా జాడ తెలియడం లేదని ఖతార్, ఇండియాలో ఎక్కడ ఉన్నది వెతికి పెట్టాలని ఆమె కోరింది. పోలీసుల ద్వారా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయించాలని జగిత్యాల జిల్లా స్త్రీ శశు సంక్షేమ అధికారి నరేష్ ను దివ్యా దేవరాజన్ ఆదేశించారు.

# నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య.చందుర్తి**



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వేములవాడ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో 80 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి హై స్కూల్ మధ్యలో హై లెవల్ బిడ్జి నిర్మాణనికి,సనుగుల గ్రామంలో 1 కోటి రూపాయలతో సనుగుల నుండి మాకుల ఎల్లమ్మ గుడి వయా గంగిరెద్దుల కాలనీ వరకు రోడ్డు నిర్మాణనికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి శంకుస్థాపన చేశారు, అనంతరం మర్రిగడ్డ గ్రామంలో ఫార్టీ ఫారం కు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఒక పండుగ వాతావరణంలో నేడు సనుగుల గ్రామంలో భూమి పూజ నిర్వహించుకున్నాం,గతంలో సనుగుల గ్రామంలో రోడ్డు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల సమయంలో గంగిరెద్దుల కాలనీ వారు నాకు ఏకగ్రీవంగా మద్దుతూ తెలుపారని, వారికి ఆ సమయంలో రోడ్డు ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చానని, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని, అలాగే నియోజకవర్గంలో 13.40 కోట్లు తో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం అంటూ నేను జడ్పీటిసి గా పోటీ చేసినప్పుడు నాకు సనుగుల గ్రామం వారు ఇచ్చిన మద్దతు మరువలేనిదని,1996లోనే కలెక్టర్ ను రామారావుపల్లికి క్రీడా పోటీల కోసం తీసుకొచ్చాం అని,మధ్య తరగతి భావజాలం ఉన్నవారి చేతిలో పదవి ఉంటే మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని అనడానికి ఇదే నిదర్శనం, ఆనాడు గెలిచిన వారు మన ప్రాంతాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదు, ఎర్ర చెరువు, పటేల్ చెరువుకు కు కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తాం అని అన్నారు. గతంలో నేను చెప్పినట్లు మీ బిడ్డగా ఉంటూ మీ మధ్య ఉంటున్నాను, గెలిచిన నాటి నుండి ఒక్క రోజు కూడా సెలవు తోసుకోలేదు.గత ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసిన సంక్షేమం అభివృద్ధి ఎక్కడ ఆపడం లేదు. ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసి బస్సు లో మహిళకు ఉచిత ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఆరోగ్య శ్రీ 10 లక్షల కు పెంపు,ఏక కాలంలో 2లక్షల రుణ మాఫీ చేసాం.ఇప్పటి వరకు గ్రామాల్లో ఆనాటి ఇందిరమ్మ ఇల్లే తప్ప ఎక్కడ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేవు అని ఏద్దేవా చేసారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాంము,మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా అని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తుంది

**సూర్య సిరిసిల్ల టౌన్**




కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కార్మిక సంఘాలు-సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఐటియు, ఐఎఫ్టియు,ఇతర కార్మిక,రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాములు మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మిక వర్గం,రైతాంగం పట్ల అనుకూలమైన విధానాలను అవలంబిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడాల్సిన కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి చట్టాలు, హక్కులను కాలరాస్తు ఒదని మండిపడ్డారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మికులను బాని సత్వంలోకి నెట్టి వేస్తుందని,రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయకుండా, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా,రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తూ దేశ ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న ప్రభుత్వంగా సంస్థలన్నిటిని బడా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెబుతోందని,బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా పేద ప్రజలపై భారాలు మోపుతూ దేశంలో అసమా నతలు పెంచే విధానాలను ఒకవైపు అవలంబి స్తూనే మరోవైపు దేశం ప్రజల దృష్టిని మరల్చే విధంగా భారత రాజ్యాంగ విలువలను కూని చేస్తూ తమ అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం మెజారిటీ ప్రజల మనోభావాలకు అనుకూలంగా మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముక్తికాంత్ అశోక్, ఐఎఫ్టియు నాయకులు పరుశురాములు, మల్లయ్య, సైజింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కిషోర్,రాము, సిఐటియు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్,గురజాల శ్రీధర్, సూరం పద్మ, దాసరి రూప,సిరిమల్ల సత్యం, బెజుగం సురేష్, జిందం కమలాకర్, మూషం శంకర్,మాసం సురేష్, బింగి సంపత్, సతీష్, పోచమల్లు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో మంగళవారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఏసుక్రీస్తు ప్రజలకు చెప్పిన మాటలను, ఆయన చూపిన మార్గాన్ని రెవరెండ్ జాన్ బాబు వివరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సొల్లు బాబు, కోశాధికారి అమర్లపూడి ప్రియాంక చరణ్, రవీందర్, సొల్లు మహేందర్, స్రవంతి, హిమవంతు, సొల్లు సునీత, యేముల పుష్పలత, దుబాసి రాణి, కూకట్ల సబిత, తిప్పారపు లలిత, కండే శంకర్, రజిత, జయంతి, బ్లెస్సీ, శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం రామన్న పేట గ్రామంలో ఇ.జి.ఎస్ నిధుల ద్వారా ఫార్టీఫారం నిర్మాణం కొరకు భూమి పూజ చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ రెడ్డి,ఎంపీడీవో జయశీల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల కనుకయ్య, నాయకులు జంగం అంజయ్య,ఏపీవో సబిత, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు నాగుల వంశీ గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మార్పు

**- విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణి చేసిన ఎమ్మెల్యే**

**సూర్య గంగాధర**



అంగన్వాడి కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా ప్రభుత్వం మార్పిడి చేస్తున్నట్లు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తెలిపారు.గంగాధర మండలం మధురానగర్,పత్తికుంటపల్లి అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మార్చి పాఠశాలలకు డిపార్ట్మెంట్ తరపున పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు మంగళవారం రెండు డ్రెస్సులు యూనిఫామ్స్, యూకేజీ ఎల్కేజీ విద్యార్థులకు పుస్తకాలు అందించినట్లు సిడిపిఓ కస్తూరి తెలిపారు. 3 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ అందజెసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, రామిడి రాజిరెడ్డి, వేముల అంజి, భాస్కర్, పెంచాల చందు,సూపర్వైజర్ రేణుక, అంగన్వాడి టీచర్ లక్ష్మి,ఆయా గౌతమి,పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జరిమానా తో పాటు శిక్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారికి జరిమానాతో పాటు మూడు రోజులపాటు జిల్లా కోర్టులో క్లీనింగ్ పనులు చేయాలని పెద్దపల్లి న్యాయమూర్తి ఎన్. మంజుల శుక్రవారం తీర్పునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 13 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరుపరచగా 14,500 జరిమానా విధించారు. ఇందులో అతిగా మద్యం సేవించి వాహనం నడిపిన సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన మామిడి రమేష్, పెద్దపల్లి పట్టణానికి చెందిన పంకజ్‌లకు 500 రూపాయల జరిమానాలతో పాటు సామాజిక సేవలో భాగంగా మూడు రోజులపాటు పెద్దపల్లి జిల్లా కోర్టులో క్లీనింగ్ పనులు చేయాలని శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

## లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనండి

**- మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్**

**సూర్య గంభీరావుపేట**



లైసెన్సు ఉన్న డీలర్ల వద్దే రైతులు విత్తనాలు కొనాలని, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఎస్సై శ్రీకాంత్ సూచించారు.గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని రైతు వేదికలో ఫర్టిలైజర్ డీలర్లు రైతులతో సమావేశం నిర్వహించారు. యాసంగి పంటల యొక్క ప్రణాళిక వరి పంట బదులుగా ప్రత్యమేల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ యాసంగి సీజన్ ఆరంభమయ్యే క్రమంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని విత్తనాలు కొన్న తర్వాత తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని ఆ రసీదును పంట కోతలు పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలనే అమ్మాలని నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు పోలీస్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధీ కాంగ్రెస్ పార్టీతో సాధ్యం

**- తారు రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య మల్యాల**



పల్లెల అభివృద్ధీ కాంగ్రెస్ పార్టీతో సాధ్యమవుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని మల్యాల నుండి గుడిపేట వరకు 1 కోటి 35 లక్షలు రూపాయలుతో తారు రోడ్డు పనులకు మంగళవారం ఎమ్మెల్యే సత్యం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మునిందర్, ఎంపీడీవో స్వాతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, మాజీ జెడ్పిటిసి దారం ఆది రెడ్డి, మాజీ సర్పంచులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గడికొప్పుల రమేష్, గొట్టే హనుమాన్లు, కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణ్ చారి, శనిగారపు తిరుపతి, కోలకాని మారుతి, కటకం వినయ్, ముత్యాల నరసింహారెడ్డి,వొల్లాల మల్లేశం గౌడ్, తాళ్ల హరినాథ్, నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**సూర్య-మానకొండూర్**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి మండల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదన్నారు. భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే అని కొనియాడారు. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాత:స్మరణీయుని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి నా ఘననివాళి అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్య విద్యార్థులకు ఉచిత యూనిఫామ్

**సూర్య-మానకొండూర్**



అంగన్‌వాడీకేంద్రాలను బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. అందులో భాగంగా మంగళవారం ఊటూరు గ్రామంలోని పూర్వ ప్రాథమిక విద్య విద్యార్థులకు యూనిఫామ్స్ లాంచింగ్ కార్యక్రమాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అబ్బాయిలకు నిక్కర్, షర్ట్, అమ్మాయిలకు ఫ్రాగ్ దుస్తులను ఎమ్మెల్యే అందించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యూనిఫాం దుస్తుల్లో చిన్నారులు సందడి చేయనున్నారని తెలిపారు. యూనిఫాంలోనే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు ప్రవేట్ పాఠశాలలకు దీటుగా యూనిఫాంలో కనిపిస్తారని చెప్పారు.ఇప్పటి వరకు వివిధ రకాల దుస్తులు ధరించి చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్నారని ఇప్పటి నుంచి చిన్నారులను ఆకర్షించేందుకు ప్రభుత్వం వినూత్న ప్రయోగాలతో యూనిఫాం అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఒక్కో చిన్నారికి రెండు జతల యూనిఫాంను అందజేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి, సూపర్వైజర్ అరుణ, పోషణ్ అభియాన్, బ్లాక్ కోఆర్డినేటర్ ప్రణీత ,అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకుదెరువు కోసం గల్ఫ్ ప్రయాణం

- ఏజెంట్ మాటలు నమ్మి మోసపోయిన గల్ఫ్ బాధితుడు
- బలవంతంగా పనులు
- క్షీణించిన నరసింహులు ఆరోగ్యం



**సూర్య, బోయినపల్లి**

అనారోగ్యం పాలైన నా భర్తను భారతదేశానికి రప్పించాలని ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్న బాధితుని భార్య మంజుల. బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన నరసింహులు బతుకుదెరువు కోసం గల్ఫ్ బాట పట్టిన వ్యక్తి అనారోగ్యం పాలు కావడంతో భారతదేశానికి రప్పించాలని బాధితుని భార్య ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటుంది. వివరాలను వెళితే మల్లాపూర్ గ్రామానికి చెందిన నరసింహులు ఓ ఏజెంట్ మాటలు నమ్మి సెక్యూరిటీ గార్డు ఉద్యోగం కోసమని మూడు లక్షల రూపాయలు అప్పు చేసి,9 నెలల క్రితం బహ్రెయిన్ దేశానికి బతుకుదెరువు కోసం వెళ్ళాడు. తీరా అక్కడికి వెళ్లాక అది విసిట్ వీసా అని, సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగం కాదని తెలిసింది. అంతేకాకుండా సదర్ ఏజెంట్ నరసింహులును అక్కడ రబ్బ ప్రాంతంలోని ప్యాలెస్ లో లేబర్ పనులకు నియమించాడు. ఈ విషయాన్ని నరసింహులు చరవాణిలో కుటుంబ సభ్యులకు అలాగే గ్రామస్తులకు తెలిపాడు. కొద్ది రోజుల తర్వాత అనారోగ్యం భారీన పడడంతో ఆయనను బలవంతంగా పనులు చేపిస్తున్నారని నర్సింలు ఏడుస్తూ చరవాణిలో భార్య మంజులకు, సింగిల్ విండో చైర్మన్ దుర్గా రెడ్డికి తెలిపాడు. దీంతో అనారోగ్యం పాలైన నా భర్త నరసింహులును భారతదేశానికి రప్పించాలని మంజుల ప్రభుత్వాన్ని మరియు అధికారులను వేడుకుంటుంది. దీంతోపాటు కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఎలాగైనా ప్రభుత్వం, అధికారులు చొరవ చూపి భారతదేశానికి రప్పించాలని కోరుతున్నారు. మల్లాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ ఏజెంట్ మాటలు నమ్మి నరసింహులు మోసపోయాడని, అతని ఆరోగ్యం రోజురోజు క్షీణిస్తుందని, ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే చొరవ తీసుకొని భారతదేశానికి రప్పించాలని కొరుతున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



అర్హులై ఉండి డబుల్ బెడ్ రూమ్ డ్రాలో పేర్లురాని 850 మందికి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్,సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ లు డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ లు రాని వారందరికీ ప్రస్తుత ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తూ ఇంటి నిర్మాణానికి 5 లక్షల కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం ముందు లబ్దిదారులు నిరసన వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూం లు అందిస్తామని చెప్పి డ్రా పెట్టి మోసం చేసిందని, అప్పుడు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలతో అప్పటి మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అందరికీ పట్టాలు అందించి ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇస్తామని 44 మందికి పట్టాలు అందించారని,ఎన్నికల కోడ్ అమలులో ఉండడం తో ఆగిపోయిన పట్టాలను తిరిగి ప్రస్తుత ప్రభుత్వం లబ్ధిదారులకు అందించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే దశల వారీగా ఆందోళన పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్ల కార్యదర్శివర్గ సభ్యులు కోడం రమణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ,సీపీఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలిగేటి రాజశేఖర్, రూప, జిందం కమలాకర్,బెజుగం సురేష్, పోషమల్లు,సబ్బని చంద్రకాంత్,మొర తిరుపతి, నల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన యం.ఈ.ఓ కు ఘన సన్మానం

**సూర్య, చందుర్తి**



రుద్రంగి మండలాలకు మండల విద్యాధికారిగా పనిచేసి ఇటీవలే బదిలీపై వెళ్లిన శ్రీనివాస్ దీక్షితులు మండల విద్యాధికారిని మండల వనరుల కేంద్రం చందుర్తిలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో సన్మాన గ్రహీత అయిన శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ పనిచేసే వారికి ఇక్కడికి వెళ్లిన గుర్తింపు వస్తుందని కావున పనిచేయడం ముఖ్యమని ప్రతి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తే పాఠశాల అభివృద్ధి చెందుతుందని, ఇలా అన్ని పాఠశాలలు అభివృద్ధి చెందినప్పుడే మండలానికి మంచి పేరు లభిస్తుందని, అలాంటి పేరు మన చందుర్తి మండలానికి రావడం చాలా సంతోషకరమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ఇలానే పనిచేసి చందుర్తి, రుద్రంగి మండలాలను జిల్లాలోని మొదటి స్థానాల్లో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కార్యనిర్వాహకులు చందుర్తి మండల విద్యాధికారి వినయ కుమార్ మాట్లా డుతూ ఉపాధ్యాయులంతా తమ తమ పాఠశాలల్లో పిల్లలకు మంచి చదువును బోధించి ప్రతి పాఠశాలకు మంచి పేరు సంపాదించి చందుర్తి మండలానికి మంచి పేరు తెస్తారని మనమంతా దానికై కృషి చేయాలని కోరారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ధర్నా

**సూర్య, సిరిసిల్ల టౌన్**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిరిసిల్లలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల నేతలు ఆందోళన బాట పట్టారు.కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.కార్మికులకు అమలవుతున్న చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మండిపడ్డారు.పండించిన ప్రతి పంటకు తగిన గిట్టుబాటు ధరతో పాటు పారితోషికం ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ చెప్తున్నదని దానిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.బ్రిటీష్ కబోర్డుల హస్తాల నుండి సాధించుకున్న నల్లభై నాలుగు కార్మిక హక్కులను ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం నాలుగు విభాగాలుగా విభజించి కార్మికులను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.దేశ పౌరులను భానిసలను చేసే విదంగా,8 గంటల పని విధానంకు బదులు,12 గంటల పని విధానాన్ని అమలు చేసే ప్రయత్నాలు జరుగుతుందన్నారు.కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు,కె.వి.అనసూయ,జి.పోచయ్య, జి.మల్లయ్య, ఎస్.నర్సయ్య, పి.చంద్రయ్య,నర్సింగోజి మారుతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం, మచ్చ అనసూయ,గజ్జె దేవదాసు,వేముల రాజేశం,ఆకెన సత్తయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ బిక్షేశ్వర స్వామి ఆలయంలో అఖండ భజన

**సూర్య, మంథని**



మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం ఉదయం 6 గంటల వరకు ఈ అఖండ భజన కార్యక్రమాన్ని 24 గంటల పాటు నిర్వహించున్నారు. ఈ భజన కార్యక్రమంలో పట్టణానికి చెందిన భక్తులు పాలీల వారిగా పాల్గొన్నారు. ఎంతో విశిష్టత కలిగిన పశ్చిమ ముఖంగా వెలిసిన శ్రీ భిక్షేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 5 గంటల నుండి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం స్వామివారికి అభిషేక కార్యక్రమాన్ని అలాగే సాయంత్రం హారతి, మంత్రపుష్పం కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గతంలో బోదగుడిగా పిలువబడే ఈ ఆలయానికి స్వర్గీయ మహావాది విస్సయ్య గోపురం కట్టించారు. ఆయన కుమారుడు మహావాది నరసయ్య గోపుర నిర్మాణ పనులను దగ్గర ఉండి చేయించారు. ఎందరో ప్రముఖులు ఆలయాన్ని సందర్శించి అభిషేక కార్యక్రమాల్లో పాల్గొంటుంటారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఈ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ కాశీలో విగ్రహారూపకంగా ఉన్న శ్రీ దక్షిణామూర్తి ఇక్కడి భిక్షేశ్వర ఆలయంలో లింగరూపకంగా దర్శనమిస్తుంటారని, ఈ ఆలయ ప్రాముఖ్యతను గురించి అనేక ప్రవచనాలలో తెలుపుతూ ఉండడం విశేషం. ఆలయ పూజారి పల్లి సంజీవ్ భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## దళిత జనోద్ధారకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



దళిత జనుల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ అన్నారు. మంగళవారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ స్వాతంత్యానంతరం అస్తవ్యస్తంగా ఉన్న భారతదేశ వ్యవస్థను ప్రక్షాళన చేసి, భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వేశ, భాషలు కలిగినటువంటి భారతదేశానికి అద్భుతమైన భారత రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ కే చెందుతుందని అన్నారు. రాజ్యాంగ రచనలో అహర్నిశలు కష్టపడి అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత ప్రజలకు అందించినట్లు ఆయన తెలిపారు. ప్రత్యేకంగా అణగారిన వర్గాలు, దళిత ప్రజల కోసం విశేషంగా కృషి చేశారని, అందుకే ఆయనను 'దళిత జనోద్ధారకుడు' అని పిలుస్తారని ఎంఈఓ మహేష్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

## వివేకానందలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**




స్థానిక వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నేడు 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ CH. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నిటిలోకి భారత రాజ్యాంగమే అతిపెద్దదని మరియు చాలా గొప్పదని కొనియాడారు ప్రతి పౌరుడు విధిగా తను పాటించాల్సిన నియమ నిబంధనలు గురించి హక్కులు, బాధ్యతల గురించి తెలుసుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ Constitution75.com గురించి విద్యార్థులకు వివరించి, వారి యొక్క వాయిస్ రికార్డ్ చేసి అప్లోడ్ చేయాలని తద్వారా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఏ సి ఓ బి సంపత్ కుమార్, ఏవో శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ధనపురి సాగర్, భైరం మహేష్, అధ్యాపకులు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**




రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.భారత రాజ్యాంగం బాలికలకు కల్పిస్తున్న హక్కులు గురించి, వివిధ చట్టాలకు సంబంధించిన బాధితుల నష్ట పరిహారం,సైబర్ నేరాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ యొక్క ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 15100ను వినియోగించుకోవాలని, ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి తెలుసుకోవాలని, ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను చదివించారు ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్‌తో పాటు లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లాఅధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య ఉంటూనే.. ప్రజా సేవ చేస్తా

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య,రాయికల్**

ప్రభుత్వంలో ఉన్న,ప్రతిపక్షంలో ఉన్న ప్రజల మధ్య ఉంటూనే ప్రజా సేవ చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.మేడిపల్లి మండలం పొరుమల్ల గ్రామంలో పొరుమల్ల నుండి అయోధ్య వరకు సిసి రోడ్డు నిర్మాణానికి, కొండాపూర్ గ్రామంలో శ్రీ సీతారామాలయ ఆవరణలో 83 లక్షల తో సీసీ నిర్మాణ నికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రాంత సమస్యలు తెలిసిన వాడిగా 18 సంవత్సరాలుగా ఉంటున్న అని,ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణనికి వచ్చే వాడీని అని,నియోజకవర్గ పరిధిలోని గ్రామల అభివృద్ధి లో భాగస్వామ్యం అవుతున్నాం అన్నారు.నంది గుట్ట వద్ద శివాలయం అభివృద్ధికి కృషి చేస్తానని,మధ్య తరగతి భావజాలం ఉన్నవారి చేతిలో పదవి ఉంటే మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని అనడానికి ఇదే నిదర్శనం



అన్నారు.ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం మీలో ఒకడిగా ఉంటూ మీ కుటుంబ సభ్యుడిగా ఉంటూ మీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు పోతున్ననని,11 నెలలుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రతిరోజు ప్రజల మధ్య ఉంటున్న అని,ఎన్నికల ప్రచార సమయంలో మాట ఇచ్చామన ప్రాంత ప్రజల చిరకాల కోరిక కలికోట సూరమ్మ చెరువు పనులను ప్రారంభించుకున్నాం అన్నారు.మాట ఇచ్చిన ప్రకారం నేడు 2 కోట్ల తో నేడు రోడ్డు నిర్మాణనికి శంకుస్థాపన చేసాం అని, నియోజక వర్గంలో 15 కోట్లు నిధులతో పనులకు భూమి పూజ చేసుకున్నాం అన్నారు.మొన్నటి రోజు నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు 1000 కోట్ల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు అని, ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసి బస్సు లో మహిళకు ఉచిత ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఆరోగ్య శ్రీ 10 లక్షల కు పెంపు,ఏక కాలంలో 2లక్షల రుణమాఫీ చేసాం అని ఆయన అన్నారు.గత పాలకులు మేడిపల్లి మండల కేంద్రంలో కనీసం జూనియర్ కాలేజ్ తేలేకపోయారు అని విమర్శించారు.ప్రజా ఆశీర్వాదం వల్ల గెలిచి మొన్నటి రోజున జూనియర్ కాలేజ్ మంజూరు చేసాం అన్నారు.సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాకుంటే తప్ప కుండా చేసి తీరుతామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణికి సహాయం చేస్తనని, మీ ఆశీర్వాదం వల్ల నేను ఎమ్మెల్యే గా గెలిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్‌గా అవకాశం ఇచ్చారు అని ఆయన అన్నారు.వర్ష కాలం వచ్చే లోపు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తాం అన్నారు.

# 521 కిలోల గంజాయి దహనం చేసిన పోలీసులు

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా 2021 సంవత్సరం నుండి ఆయా పోలీసు స్టేషన్ లలో నమోదైన 64 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత 521.544 కిలోల గంజాయిని మంగళవారం దహనం చేశారు. యన్.డి.పి.యస్ చట్ట ప్రకారం కోర్టు అనుమతితో న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని యఫ్.యస్.ఎల్ కొరకు శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మానకొండూర్ వెంకటరమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీ వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని, దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారు రూ.1,30,38,600 ఉంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు.



కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ సీపీ, కమిటీ సభ్యులు కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏసీపీలు మడత రమేష్, ఏ. వెంకటేశ్వర్, మల్లారెడ్డి, సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ జి.సతీష్ , మల్లేష్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన కేసులలో నిల్వ ఉన్న గంజాయిని మంగళవారం దహనం చేసినట్లు తెలిపారు. కొంతమంది దురుద్దేశ్యంతో అక్రమార్జనలో భాగంగా అక్రమ గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారని, ఇది చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం స్థానిక, స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ కు కూడా అమలు చేసి జైలుకు పంపడం జరుగుతుందని మరో మారు హెచ్చరించారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పథకం ద్వారా పెగడపల్లి కేంద్రంలో 12లక్షలతో అంగన్వాడి భవన నిర్మాణం, 15 లక్షల సీసీ రోడ్డు, సి ఆర్ ఆర్ గ్రాంట్ ద్వారా పెగడపెల్లి నుండి ఏడు మోటలపల్లి మీదుగా లంబాడి తాండ వరకు 2 కోట్లలతో బిటి రోడ్డు, నామాపూర్ గ్రామంలో 20 లక్షలతో గ్రామ పంచాయతీ నిర్మాణానికి మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపనలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెంవేరుస్తూ ముందుకు వెళ్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మనోహర్, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ సి.హెచ్ అశ్విన్ కుమార్, నాయకులు శ్రీనివాస్, రామా గౌడ్, శోభ రాణి, విష్ణు, పూసల తిరుపతి, కదారి తిరుపతి, చెట్ల కిషన్, రవినాయక్, చాట్ల భాస్కర్, ప్రశాంత్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.గంగాధర మండల కేంద్రంలో రూ.10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్థానన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన ఏడాది కాలం విజయవంతంగా పూర్తి చేసుకుందన్నారు.రానున్న రోజుల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధిలోకి దూసుకెళుందనఆకాంక్షిస్తున్నామన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, పడాల రాజన్న, తాళ్ళ శ్రీనివాస్, రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, సత్తు కనుకయ్య, బట్టు లక్ష్మణ్ నారాయణ, కర్ర విద్యాసాగర్ రెడ్డి, వోడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, జాగిరపు శ్రీనివాసరెడ్డి, పడితపల్లి కిషన్, అట్ల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన ఆరోగ్య శాఖ అధికారులు

**సూర్య ధర్మపురి**



ధర్మపురి మండల కేంద్రం లోని ప్రభుత్వ వసతిగృహాలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీ చేసారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పట్టణములోని కెజిబివి బాలికల, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల వసతి గృహాలు, ఎస్సి, ఎస్టి, బిసి బాలుర వసతి గృహాలను మంగళవారం వైద్య అధికారులు సిబ్బంది తో కలిసి తనిఖీ చేసారు. దీనిలో భాగంగా వంటగది, వంటకు నిలువ చేసిన ఆహార పదార్థాలను, కూరగాయలను, పండ్లను వండిన ఆహార పదార్థాలను, త్రాగునీటిని, డార్మేటరి, టాయిలెట్స్, పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించి పలు సూచనలను చేసారు.విద్యార్థులను పరీక్షించి మందులు అందజేసారు. వసతి గృహ విద్యార్థులను సమావేశ పరచి చలికాలంలో అనారోగ్య సమస్యల వాటి సంరక్షణ గురించి తెలియ జేసారు. వసతి గృహాలలో విద్యార్థులకు వేడి వేడి ఆహారమును, సురక్షితమైన త్రాగునీటిని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, డాక్టర్ వివేక్, డాక్టర్ వినయ్, సిహెచ్ఓలు శ్రీనివాస్, శాంతి శ్రీ, ఎంపిహెచ్ఇఓ, సతీష్ కుమార్, ఎంపిహెచ్ఎస్‌లు వెంకటేష్, సులోచన, హేమలత, ఎంపిహెచ్ఏలు మహేంద్ర, భూమ్లాల్, శోభన్‌లు, బ్రీడింగ్ చెకర్ రవీందర్, ఏఎన్ఎంలు రాణి, సరితలు, ఆశా, రమ్య, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు చేయడం హాస్యాస్పదం

**సూర్య మల్యాల**



కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు చేయడం హాస్యాస్పదం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు అన్నారు.శనివారం మ్యాడంపల్లి గ్రామంలో బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఇచ్చిన హామీలు లో ఆరుగ్యారంటీలో ఏ ఒక్కటీ సరిగా అమలు చేయకుండా ఉత్సవాలు జరుపడం ప్రజలని తప్పు దారి పట్టించడమే తప్ప మరోటి కాదు మీరు ఉత్సవాలు ఎందుకు జరుపుతున్నారో తెలుపాలి అన్నారు. తెలంగాణలో ప్రతి మహిళకి 2500 కళ్యాణ లక్ష్మి తులం బంగారం రైతుకి రైతు భరోసా.. రుణ మాఫీ చేస్తామని అలాగే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వానందుకా గృహ జ్యోతి ఆసరా పెన్సన్‌లు మరియు ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వనం దుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల నీ అబద్ధాలతో గారడి మాటలతో ఈ రాష్ట్ర ప్రజల నీ మోసం చేసినందుకు ముందుగా మీ ప్రభుత్వం ప్రజ లకి క్షమాపణలు చెప్పి.. మీరు ఉత్సవాలు జరుపుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం మరియు ఈ సందర్భంగా మీరు అభివృద్ధి పనుల కి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించరో తెలుపండి. ప్రతి అభివృద్ధి పనులుకి జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిధులు కేంద్రం నుండి తీస్కొని మీరు ఉత్సవాలు చేయడం విడ్డూరంగా ఉంది. మీకు గ్రామాల అభివృద్ధి మీద చిత్త శుద్ధి ఉంటే ఈ మీ సర్కార్ సంవత్సరంలో ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదు.ఈజీఎస్ నిధులుతోనే గ్రామాలు కొంత అభివృద్ధికి నోచుకుంటున్నాయి. అంతే కానీ రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ గ్రామాలకు చేసింది ఏమీ లేదు అన్నారు. ఈ సమావేశంలో పిల్లి రాజశేఖర, మల్లేష్ యాదవ్ మారుతిరంజిత్ కుమార్ గణేష్ మధు రాజు కుమార్ మరియు S కుమార్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్

**సూర్య-సుల్తానాబాద్**



ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మండలంలోని 27 గ్రామాలలో ఉపాధి హామీ పనుల జాతర ప్రారంభించారు. ఇందులో భాగంగా మండలంలోని సుద్దాల గ్రామంలో పశువుల పాక నిర్మాణపు పనులను పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావులు ప్రారంభించారు. ప్రారంభించడం జరిగింది. ఉపాధి హామీ పనులలో భాగంగా ఎక్కువ పని దినాలు పూర్తిచేసి, మొక్కలకు నీరు పోసిన కూలీలకు, గ్రామపంచాయతీకి సన్మానించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్ రావు, ఎంపీఓ సమ్మిరెడ్డి, ఏపీవో మల్లీశ్వరి, పంచాయతీ కార్యదర్శి సాగర్, కుమార్ లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ విజయాలను చాటి చెప్పేందుకే విజయోత్సవాల నిర్వహణ

- ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ గ్యారెంటీ పథకాల అమలు
- 120 కోట్లతో మంథని -మంచిర్యాలను కలుపుతూ గోదావరి పై బ్రిడ్జ్ నిర్మాణం
- తరుగు లేకుండా పూర్తి స్థాయి ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు
- నైపుణ్య కేంద్రం ద్వారా యువకులకు శిక్షణ అందించి బహుళ జాతి కంపెనీలో ఉపాధి
- 150 కుటీర పరిశ్రమలతో మహిళలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు
- మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, మంథని**

రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గత సంవత్సరకాలంలో సాధించిన విజయాలను చాటి చెప్పే దిశగా విజయోత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రజా పాలన విజయోత్సవ ప్రారంభానికి ముందు ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ష్యూలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గత సంవత్సరం డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో మహిళలు రూపాయ ఖర్చు పెట్టకుండా బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నందుకు విజయోత్సవాలు జరుపుతున్నామని మంత్రి తెలిపారు.పేదలకు ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల కే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం వంటి పథకాలను అమలు చేస్తున్నందుకు విజయోత్సవాలు జరుపుతున్నామని మంత్రి తెలిపారు.గత పది సంవత్సరాలలో ఉద్యోగాలు లేక చాలా కష్టాలు పడ్డ నిరుద్యోగ యువతకు 10 నెలల కాలంలో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినందుకు విజయోత్సవాలు ఘనంగా చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా అడవి సోమనపల్లి ప్రాంతంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్



ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. రెండు లక్షల వరకు రుణాలు ఉన్న 22 లక్షల రైతులకు 18 వేల కోట్ల రుణ మాఫీ పూర్తి చేశామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నా మని, మన పెద్దపల్లి జిల్లాలో బోనస్ కింద ఇప్పటివరకు 20 కోట్ల పైగా నిధులు రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. గతంలో తరుగు పేరిట రైతులు పడిన బాధను శాశ్వ తంగా పరిష్కరిస్తూ మద్దతు ధరపై ఎటువంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామ ని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 17,000 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 236 కోట్ల నిధులు వారి ఖాతాలలో జమ చేశామని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా గుట్ట లకు, రోడ్లకు కాకుండా అసలైన రైతులకు, కౌలు రైతులకు లబ్ది చేకూర్చేలా త్వరలో రైతు భరోసా పథకం అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంథని లో స్పష్టమైన మార్పు కనిపించే విధంగా రాబోయే నాలుగు సంవత్సరాలు పని చేస్తానని అన్నారు. వాణిజ్య వ్యాపారాలు విస్తరించే విధంగా మంథని, మంచిర్యాల ను కలుపుతూ గోదావరి నది పై బ్రిడ్జి నిర్మాణానికి 120 కోట్లు మంజూరు చేసామని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. మంథని పట్టణానికి బైపాస్ రోడ్డు, 13 వార్డులలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో 40 మంది యువకులకు ఉపాధి కల్పిస్తూ చిన్న సాఫ్ట్వేర్ కంపెనీ ప్రారంభించా మని, భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. రామగిరి క్షేత్రాన్ని 5 కోట్లతో అభివృద్ధి చేస్తామని, మంథని పట్టణ సమీపంలో గల గోదావరి నది పుష్కరాలు నిర్వహణకు రెండు కోట్లతో అభివృద్ధి జరుపు తున్నామని అన్నారు. మంథని పట్టణ సమీపంలో 150 మంది మహిళ సంఘాలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతూ చిన్న ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని, దీనికి అవసరమైన స్థలాలను ఎంపిక చేయాల్సిందిగా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. బహుళ జాతి కంపెనీలకు అవసర మైన నైపుణ్యాలు మన యువతకు అందించే దిశగా నైపుణ్య కేంద్రాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని, వీటి ద్వారా యువకులకు మంచి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. నీడ లేని నిరుపేదలకు ఇళ్ల అందించే ఇందిరమ్మ పథకం ప్రారంభమవుతుందని, మొదటి విడతలో భూమి ఉండి, ఇండ్లు లేని వారిని ఎంపిక చేసి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. భవిష్యత్తులో అనువైన భూమిని ఎంపిక చేసి పేదలకు ఇండ్లు నిర్మిస్తామని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మాణం చేస్తామని అన్నారు. అనంతరం అంతడుపుల నాగరాజు సారధ్యంలోని కళా బృందం ప్రదర్శించిన కార్యక్రమాలు వీక్షకులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, వైస్ చైర్మన్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఓసీపీ-2లో నల్లబ్యాడ్జీలతో సీఐటీయూ నాయకుల నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలు విడనాడాలి. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల డిమాండ్ చేస్తూ మంగళవారం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఆర్జీ-3 లోని ఓసీపీ-2 నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తున్నదని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే నిర్ణయాలు చేస్తుందని, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం అమలు చేయడం లేదని, గత బడ్జెట్లో పన్నుల విధానంలో తెచ్చిన మార్పుల మూలంగా నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతు న్నాయని, విద్య, వైద్యం సామాన్యులకు అందకుండా పోయిందని, నిరుద్యోగం తీవ్రతరం అవుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటు చేయడం మూలంగా ఉపాధి తగ్గి,రిజర్వేషన్లు ఎగిరిపోతున్నాయని, సామాజిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. ఈ సమస్యలన్నిం టికీ మూలమైన కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలు మార్చుకోవాలని, లేకుంటే దేశంలోనే కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పేద సామాన్య మధ్యతరగతి ప్రజలందరినీ సమీకరించి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇ.కుమార్,ఎండీ హామెద్ పాషా, ఎస్.రమణా రెడ్డి, బి.రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ లో తప్పులు దొర్ల వద్దు

- పెద్దపల్లి డివిల్పీఓ వేణుగోపాల్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



సామాజిక సమగ్ర ఇంటింటి కుల గణన కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో తప్పులు దొర్ల వద్దని పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న డాటా ఎంట్రీ పనులను ఆయన పరిశీలించారు. మండలం లో ప్రభుత్వము సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గనన అంశాలపై సర్వే పూర్తిచేసిన వివరాలను డాటా ఎంట్రీ జరుగుతుందన్నారు. డాటా ఎంట్రీ లో ఎటువంటి తప్పులు దొర్లకుండా చూడాలన్నారు.మండలంలో 24 గ్రామా లలో నిర్వహించిన సర్వే వివరాలను 30 మంది ఏనుమ్యూరేటర్లు ఎంట్రీ చేస్తున్నారన్నారు. ఈ మేరకు గత మూడు రోజులుగా డేటా ఎంట్రీ పనులు వేగవంతంగా నడుస్తున్నాయని తెలిపారు. మండలం లో సర్వే దాదాపుగా పూర్తి కావచ్చిందని, డోర్ లాక్ చేసిన గృహాలు మినహా అన్ని గృహాల సర్వే పూర్తి అయిందని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీఓ గోవర్ధన్,ఏపీవో మంజుల, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, ఏ ఎస్ ఓ శ్రీ వాణి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మంథని ఎస్సీ బాలికల వసతి గృహం ఔట్సోర్సింగ్ వర్కర్‌ను విధుల నుండి తొలగించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్

**సూర్య, మంథని**



మంథని మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్ మల్లమ్మ పదో తరగతి అమ్మాయికి మాయమాటలు చెప్పి నగ్నంగా పూజలు చేస్తే డబ్బులు వస్తాయని చెప్పి స్కూలు నుంచి తన రూముకు నేరుగా తీసుకొని వెళ్లి మరొక వ్యక్తిని పిలిపించి, వీడియో కాల్ మాట్లాడించి అమ్మాయిని భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. ఇట్టి విషయంపై తల్లిదండ్రులు విషయం తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై వెంటనే స్పం దించి మల్లమ్మ అనే ఔట్సోర్సింగ్ వర్కర్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ స్వప్న కు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, విద్యార్థి సంఘం నాయకులు కదారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జనోద్ధారకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



దళిత జనుల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ అన్నారు. మంగళవారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాజ్యాంగ రచనలో అహర్నిశలు కష్టపడి అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత ప్రజలకు అందించినట్లు ఆయన తెలిపారు. ప్రత్యేకంగా అణగారిన వర్గాలు, దళిత ప్రజల కోసం విశేషంగా కృషి చేశారని, అందుకే ఆయనను 'దళిత జనోద్ధారకుడు' అని పిలుస్తారని ఎంఈఓ మహేష్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

## - మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని**

ప్రపంచంలోనే భారతదేశానికి ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అధ్యక్షతన, మంగళవారం పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొప్పుల ఈశ్వర్ హాజరై మాట్లాడుతూ కుల, మత, ప్రాంత విద్వేషాలకు తావులేకుండా స్వేచ్ఛా సమానత్వానికి చిహ్నంగా, దేశ పటిష్టతకు వారధిగా నిర్మింపబడ్డ భారత రాజ్యాంగం ఆమోదం పొంది నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని వివరించారు. భారతదేశ ప్రజలకు రాజ్యాంగాన్ని అందించేందుకు అహర్నిశలు శ్రమించి హక్కులు కల్పించిన గొప్ప మహోన్నతుడు, త్యాగజీవి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



అని అన్నారు. తన కుటుంబమంతా త్యాగం చేయడం మూలంగా నేడు భారతదేశం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోగలిగిందని గుర్తు చేశారు. భారతదేశ రాజ్యాంగ రచనకు కర్త కర్మ క్రియ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. దళిత బహుజన వర్గాలకు అణగారిన వర్గాలకు అండగా నిలుస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను ఈ సందర్భంగా ఈశ్వర్ అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, సిపిఎం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్లు జనగామ కవితా సరోజిని, గాదం విజయనందు, బాదే అంజలి దేవి, కుమ్మరి శ్రీనివాస్, జంజర్ల మౌనిక రాజు,మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ, బిఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కపంపల్లి స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు, టీబీజీకేఎస్ నాయకులు వడ్డేపల్లి శంకర్ తదితరులతోపాటు పలు రాజకీయ, కార్మిక సంఘాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగులోకి అనువదించిన భారత రాజ్యాంగం పుస్తకాన్ని కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించి ఆ పుస్తకాన్ని సీనియర్ జర్నలిస్ట్ జీవన్ బాబు నిట్టూరికి అందజేశారు.

# సూర్య కథనానికి స్పందన

**సూర్య జూలపల్లి**

సూర్య దినపత్రిక జిల్లా అనుబంధంలో సోమవారం "స్నేహానికన్న మిన్న లోకాన లేదురా! మరణించిన మిత్రుని కుటుంబానికి అండగా మేమున్నామని అనే శీర్షికన "ప్రచురితమైన కథనానికి డా. బి.వి.విజయ రఘు రామరాజు స్పందించి  కారు ప్రమాదంలో మరణించిన పెసరి స్వామి కూతురు శివానికి ఉచిత నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ కల్పన కల్పిస్తామని ముందుకువచ్చారు. వివరాల్లోకెళ్తే ఇటీవల ధర్మారం మండలం కటికనపల్లి స్టేజి వద్ద కారు ప్రమాదంలో  పెసరు స్వామి మరణించగా తనతో జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1993-94వ సంవత్సరంలో పదవ తరగతి వరకు చదివిన మిత్రులు తలా కొంచెం పైకం పోగేసి ఆ కుటుంబానికి రూ.68000 అందించి అండగా నిలిచిన వైనాన్ని భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా విపులంగా కథనాన్ని ప్రచురించిన "సూర్య దినపత్రిక" కథనం చదివి చలించిపోయిన హైదరాబాదులోని వైష్ణవి టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ డా.విజయ రఘురామరాజు సూర్య పత్రిక విలేకరిని ఫోన్ ద్వారా సంప్రదించి మరణించిన పెసరు స్వామి కుమార్తె శివాని బీటెక్ చదువు పూర్తయి ఉద్యోగాన్వేషణలో ఉన్నదని తెలుసుకొని తనవంతుగా ఆమెకు ఉచిత శిక్షణ అందించి ఉద్యోగ కల్పన కల్పిస్తానని తెలియజేయాగా స్వామి కుటుంబ సభ్యులు, మిత్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఇటీవల కారు ప్రమాదంలో మరణించిన పెసరు స్వామికి ఇద్దరు కుమార్తెలు కాగా వివాహితురాలైన పెద్ద కుమార్తె ఆత్మహత్య చేసుకోగ ఆమె కుమారున్ని కూడా సాకుతు గ్రామంలో స్వామి తన భార్య స్వప్నతో కలిసి టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ రెండవ కుమార్తె శివానిని బీటెక్ చదివించడం అభినందనీయం, మరణించిన మిత్రుని కుటుంబానికి అండగా నిలిచే మిత్రులను కలిగిన స్వామి పూర్వజన్మ సుకృతం. కరీంనగర్ పట్టణంలో మా సంస్థను త్వరలో ప్రారంభించ బోతున్నాం.

డా. బి.వి విజయ రఘురామరాజు
వైష్ణవి టెక్నాలజీస్
మేనేజింగ్ డైరెక్టర్.

మాతో చదివిన బాల్యమిత్రుడు పెసరు స్వామి మరణంతో అతని కుటుంబం పెద్దదిక్కును కోల్పోయినందున ఆ కుటుంబానికి అండగా నిలవాలని సదుద్దేశంతో మా బ్యాచ్ మిత్రులందరికీ చేతనైనంత తల కొంత పైకం పోగేసి అందించిన కూడా స్వామి కుటుంబాన్ని పోషించేవారు లేనందున కుటుంబ పోషణ నిమిత్తం స్వామి చిన్న కుమార్తె శివానికి ఉచిత శిక్షణ అందించి ఉద్యోగ కల్పన చేస్తామని సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన వైష్ణవి టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ రఘురామరాజుకు ఎస్ఎస్సి1993-94 బ్యాచ్ మిత్రుల తరఫున ధన్యవాదాలు.

నూతి మల్లయ్య
అధ్యక్షులు ఎస్ఎస్సి 1993- 94 బ్యాచ్
వెల్ఫేర్ అసోసియేషన్





# నూతన అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య బుగ్గారం**



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వము పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరు కాబడి బుగ్గారం మండలం యశ్వంత రావు పేట గ్రామంలో 12లక్ష రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి మంగళవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్  శంకుస్థాపన చేశారు. అనంతరం అంగన్వాడిల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు యూనిఫాం లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య,ఇల్లంతకుంట**

నవంబర్ 26ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్లో  భారతదేశానికి పటిష్టమై రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలను స్మరించు కుంటూ, జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు.స్కూల్ ఆవరణలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి  విద్యార్థులలో ఐక్యతా భావాన్ని పెంపొందించడానికి వారికి రాజ్యాంగ పీఠిక చార్ట్ ప్రదర్శన, ఉపన్యాసాలు, క్విజ్  కార్యక్రమాల అనంతరం ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ కుమార్ మాట్లాడుతూ న్యాయం సమ్మిళిత అభివృద్ధి వైపు దేశాన్ని నడిపించడంలో ప్రాముఖ్యత చూపిస్తుందన్నారు. భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం యొక్క ప్రధాన సూత్రాలను ప్రతిబింబిసుందన్నారు. రాజ్యాంగం దేశం యొక్క బహువచన స్వభావాన్ని గౌరవించడం ద్వారా భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందిస్తుందన్నారు.

# 7 కోట్లతో ఖానాపూర్ నుంచి ఎల్ మడుగు డబల్ రోడ్డు నిర్మాణం

## - రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలో ఖానాపూర్ నుంచి ఎల్ మడుగు వరకు డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు మంథని లో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా  మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,  ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేశామని అన్నారు.  మంథని పట్టణానికి త్వరలోనే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేస్తామని అన్నారు.  7 కోట్లతో ఖానాపూర్ నుంచి ఎల్ మడుగు వరకు డబల్ రోడ్డు నిర్మాణం పనులు నిర్ణీత సమయంలో జరిగేలా అధికారుల చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మంథని మండలంలోని నాగారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో చేపట్టిన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో  సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లును తొలగించాలని గ్రామస్తుల ఫిర్యాదు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లి గ్రామంలో ఉన్న రైస్ మిల్లు వల్ల కాలనీవాసులకు ఇబ్బంది కలుగుతున్నదని,ఇట్టి రైస్ మిల్లును తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు రిజిస్టర్ పోస్ట్ చేశారు గ్రామస్తులు.రైస్ మిల్లు వ్యర్థాల వల్ల కాలనీవాసులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని,పలుమార్లు మండల అధికారులకు విన్నవించినప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని కాలనీవాసులు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.గ్రామంలోని రైస్ మిల్లు యొక్క వ్యర్థాలను నివారించాలని, లేనియెడల గ్రామ మధ్య నుండి తొలగించాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు కాలనీవాసులు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయిన సంధర్భంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిలుముల లావణ్య లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, దళిత సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేకుల షెడ్డును ప్రారంభించిన చైర్ పర్సన్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటి మీద ఆంజనేయ స్వామి సరస్వతి మాత సహిత ఆలయంలో భక్తుల సౌకర్యార్థం సరస్వతి మాత ఆలయం ముందు ఎస్వీఆర్ విద్యాసంస్థల అధినేత జగన్ విరాళంతో నిర్మించిన రేకుల షెడ్డును మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉపయోగపడే కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఎస్వీఆర్ విద్యాసంస్థల జగన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక, నాయకులు గందె శ్రీనివాస్, ముత్యం రాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరునగరి తిరుమలేష్, కుర్జి ప్రదీప్, భూమ్ రామకృష్ణ, రాంబాబు, వాసు, దోమకుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26న పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పరిరక్షణ, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తా మని బిజెపి శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం , న్యాయం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ భారత రాజ్యాంగం రూపొందించబడిందని, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రజలందరికీ బిజెపి జిల్లా శాఖ పక్షాన రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కేంద్రంలోని ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగం చూపిన బాటలో నడుస్తుందని, భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. 2015 అక్టోబర్ 11న ముంబైలో సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రధాని మోదీ పునాదిరాయి వేస్తూ నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పటివరకు నంబర్ 26ను కేవలం లాడేగా జరుపుకునే వాళ్ళమని, రాజ్యాంగ పిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తిస్తూ , రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశ యాల ను కొనసాగించే విధంగా ప్రధాని నిర్ణయంతో ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా నవంబర్ 26న దేశవ్యాప్తంగా రాజ్యాంగ ప్రాధాన్యం, అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్, ఇ నుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, పుప్పాల రఘు, అసెంబ్లీ కన్వీనర్లు దుబ్బాల శ్రీనివాస్, గౌత మ్ రెడ్డి , బండ రమణారెడ్డి, పసుపులేటి శివా నందం,బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్,దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి వేణు ప్రసాద్, సత్యనారాయణ, సంతోష్, జాడి బాల్ రెడ్డి, శశి, సుధాకర్ , పాల్గొన్నారు.

## డిల్లీ డిఫెన్స్ కాలేజీలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని డిల్లీ డిఫెన్స్ కాలేజీలో యువతరం యూత్ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా జిల్లా యువజన అధికారి వెంకట రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని, వాటిని బాధ్యత కలిగిన పౌరులుగా అందరం అనుసరిస్తూ నేరాల నిర్మూలనకు, అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు వారు ప్రాణాలను త్యాగం చేశారు.అలాగే భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వామ్యమైన వారిని ఆదర్శంగా తీసుకొని భావితరాలకు మనం ఆదర్శప్రాయంగా ఉండాలని విద్యార్థులందరూ బాధ్యతయుతంగా సమాజం పైన,పెద్దలపైన బాధ్యతయుతంగా ఉండాలని,దేశ నిర్మాణంలో యువత విద్యార్థులు భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి,ప్రిన్సిపాల్ చంద్రశేఖర్,యువజన సంఘాల నాయకులు తోర్తి శ్రీనివాస్,నక్క ప్రమోద్,సాయి,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ గేమ్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని శ్రీ చైతన్య డిఫెన్స్ అలాగే స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఈ నెల 22 నుండి 24 వరకు జరిగిన స్టేట్ లెవల్ ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 19 బాక్సింగ్ గేమ్ లో రామ్ చరణ్ రెడ్డి గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ లెవల్ కి సెలెక్ట్ కావడం జరిగింది అండర్ 17 విభాగంలో రాపల్లి రితీష్, విరాట్ రాట్ కోహ్లీ, వైభవ్ శ్రీహర్ష కాంస్య పథకాలు సాధించారు. అలాగే హ్యాండ్ బాల్ విభాగంలో గజ్జల రామ్ చరణ్ స్టేట్ లెవల్ కు సెలెక్ట్ కావడం జరిగింది. శ్రీ చైతన్య డిఫెన్స్ అలాగే స్పోర్ట్స్ అకాడమీ ప్రిన్సిపల్ శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన వారిని శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి,డైరెక్టర్ నరేందర్ రెడ్డి, జూనియర్ కళాశాలల డీన్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ పి.డి మహిపాల్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ పి శ్రీనివాస్ కోచ్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ అవతరణ దినోత్సవం

**సూర్య, హుజురాబాద్**



రాజ్యాంగ అవతరణ దినోత్స వను పురస్కరించుకొని హుజురాబాద్ లోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యాసంస్థల్లో పిల్లల చేత రాజ్యాంగ పీఠికను చదివించి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ, క్విజ్ పోటీలు, రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులు రాజ్యాంగం గురించి పిల్లలకు వివరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

### అంబేద్కర్ చౌరస్తా వద్ద....

తెలంగాణ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో.... కలిగాయో పలువురు వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అవార్డు గ్రహీత మాడుగుల ఓదెలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు వంతడుపుల బాబు, ఇల్లందుల సమ్మయ్య, రొంటాల బుచ్చన్న, వేల్పుల రత్నం, సందుపట్ల జనార్ధన్, రామ్ రాజేశ్వర్, మొలుగురి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్ బండారి సదానందం, రవి, ప్రధానోపాధ్యాయురాలు బి. తిరుమల, ఉపాధ్యాయులు ఆసియా, రోజారాణి, ఈశ్వర్ రెడ్డి, అర్చన, విజయ, శ్రీలత, మాధవి లత, సంపత్ కుమార్, మారుతి ప్రసాద్, స్వామి రావు, శ్రీనివాస్, మ్యాక రాములు, సారయ్య, జమున, రాణి, శోభ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక వరం

**- మామిడి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మామిడి అనిల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి అన్నారు. మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృషితో తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన రాచకట్ల రాజేందర్ అనే బాధితుడికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గొల్లపల్లి గ్రామ పంచాయతీ వద్ద స్వయంగా రాజేందర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మంచి కట్ల శారద, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పింగిళి కృష్ణారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి జంగా రామకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుల మధు యాదవ్, సీనియర్ నాయకులు వెన్నం సుధాకర్ రెడ్డి, కర్ర కొమురయ్య,సాయిల్ల రజనీకాంత్ ,కర్ర భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 6 లోగా విగ్రహాలపై ముసుగులు వెంటనే తొలగించాలి

**- తిమ్మాపూర్ జేఏసి డిమాండ్.**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని బస్ స్టేషన్ ముందు గత రెండేళ్ల క్రితం నెలకొల్పిన అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను డిసెంబర్ 6 లోగా తొలగించాలని నూతనంగా ఏర్పాటు చేసిన జేఏసి సభ్యులు డిమాండ్ చేసారు.తిమ్మాపూర్ మండలం లోని బస్ స్టేషన్ ముం దు ఏర్పాటు చేసిన విగ్రహాల పై ముసుగులను తొలగించడం లో జరుగుతున్న నిర్లక్ష్యం పై ప్రశ్నించే క్రమంలో మంగళవారం జేఏసి ని ఏర్పాటు చేసారు.మహనీయుల విగ్రహాలపై ఉన్న ముసుగులను తొలగించ్డం లో జేఏసి తీసుకునే ప్రతీ నిర్ణయానికి సభ్యులు కట్టుబడి పనిచేయాలని అన్నారు. విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను తొలగించేందుకు నిరసన కార్యక్రమాలను రూపొందించి డిసెంబర్ 6 లోగా కార్యాచరణ కోసం ఏర్పాట్లు చేయాలని కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సభ్యులు ముక్త కంఠం తో పేర్కొన్నారు.జేఏసి కన్వీనర్ లు గా మాతంగి శంకర్, సుగుర్తి జగదీ శ్వరాచారి, వంతడుపుల సంపత్,దుంద్ర రాజయ్య, బోయిని తిరుపతి, అంబాల సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుక న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు బోయిని కొమురయ్య, కనకం రాములు,మాతంగి అశోక్,ఎడ్ల జోగిరెడ్డి,మీసాల అంజయ్య,మాతంగి లక్ష్మణ్, బోయిని తిరుపతి, సముద్రాల లక్ష్మణ్,కనకం ఆంజనేయులు, పార్నంది జలపతి, కోరెపు లక్ష్మణ్, బోయిని కృష్ణబాబు,వేల్పుల ఓదయ్య,బూట్ల శ్రీనివాస్,కిన్నెర అనిల్,రెడ్డి గాని రాజు,సందుపట్ల మల్లేశం,చింతం శ్రీనివాస్,నగునూరి బాబు, గాండ్ల శ్రీనివాస్,కొయ్యడ మురళి,ఖమ్మం కృష్ణ,రాచమళ్ళ దుర్గా ప్రసాద్, కొమ్ము సంపత్,ఉప్పులేటి రాజు,అలవాల సంపత్,అలవాల కుమార్,బోయిని దివాకర్,అఖిల పక్ష పార్టీల నాయకులతో పాటుగా మండలం లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ 75వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**- ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ళ నరేష్**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిన నేపథ్యంలో భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి మీద ఉందని ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తల్లా నరేష్ అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లోని మంగళవారం భారత రాజ్యాంగ స్తంభ చిహ్నం వద్ద 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 3 మూడు సంవత్సరాలు ఎంతో ప్రయాసపడి భారత రాజ్యాంగాన్ని రచించి, 1946 నవంబర్ 26 నాడు రాజ్యాంగ పరిషత్తు కు అందించాడని గుర్తు చేశారు.రాజ్యాంగ పరిషత్తు నవంబర్ 26 నాడు రాజ్యాంగాన్ని ఆమోదించిందన్నారు.దేశంలో ఉన్న అగ్రకుల పార్టీలు రాజ్యాంగాన్ని రక్షిస్తామని చెబుతూనే భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే చర్యలకు పునకుంటున్నాయని.. రాజ్యాంగాన్ని రక్షించుకున్నప్పుడే అట్టడుగు బడుగు బలహీన వర్గాల ఉనికిని కాపాడుకోగలుగుతామని అన్నారు.దక్షిణ భారతదేశంలోనే ఎత్తైన 46 అడుగుల భారత రాజ్యాంగ స్థంబ చిహ్నం కరీంనగర్ జిల్లా సుందరగిరి గ్రామంలో నిర్మించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.2018లో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ 5, 000వేల కిలోమీటర్ల పాదయాత్ర లో రాజ్యాంగ స్థంబ చిహ్నాన్ని ప్రారంభించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు జిల్లేల సురేష్, ఏంజేఎస్ బెజ్జంకి రవీందర్, ఎనగందుల అనిల్,గిరి విష్ణు తిరుపతి పర్శరాం హరీష్ అరవింద్ రాజు బాబు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన చదువే ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది

**- ఇంటర్ జిల్లా విద్యాధికారిణి కల్పన**

**సూర్య మంథని**



నేటి కాలంలో బాలికలకు చదువు ఎంతో ముఖ్యమైనదనీ, క్రమశిక్షణతో కూడిన చదువే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందనీ పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారిని కల్పన అన్నారు. మంగళవారం మంథని లోని బాలికల జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతు తల్లి తండ్రులు ఏంతో కష్టపడి పిల్లలను కళాశాలకు పంపిస్తున్నారనీ, వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగాలన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్ దశ ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. ఎవరి జీవితానికి వాళ్ళే బాద్యులు అవుతారని, కేవలం చదువు వల్లనే కలలను సాకారం చేసుకునే అవకాశం ఉందన్నారు. అధ్యాపకుల సూచనలు పాటించి ఉత్తీర్ణత లో ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, అధ్యాపకులు పాల్గోన్నారు. అనంతరం ఎన్ టీ పీ సీ , రోహిణి ఫౌండేషన్ ఆద్వర్యంలో కళాశాలలో ఏర్పాటు చేసిన దంత వైద్య శిబిరంలో ఇంటర్ జిల్లా విద్యాధికారిణి కల్పన పాల్గొన్నారు. క్యాంపు నిర్వహిస్తున్న తీరును అడిగి తెలుసుకొని, పరీక్షలు చేయించుకున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందివ్వాలి

## - భోజనం నిర్వాహకులకు ఎమ్మెల్సీ ఆగ్రహం - కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం లోని అల్లిపూర్ గ్రామంలో జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక పర్యటన చేశారు. పాఠశాల లోని వంటశాలను పరిశీలించారు. వంటశాల చూస్తుండగా క్వాంటిటీ లేని వంటలు నాణ్యత లోపం,అన్నం ఉడకకా బియ్యం లాగా పెరుగు పప్పు సాంబారు క్వాంటిటి లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులతో మాట్లా డారు.విద్యాతో పాటు అన్ని సౌకర్యాలు బాగు న్నాయి మరుగుదొడ్ల సౌకర్యం బాగుంది అని తెలిపారు.పప్పు సాంబారు నాణ్యత లేదు, వారానికి 5 గుడ్లు ఇవ్వాలని ఎమ్మెల్సీ తెలిపారు. టిఫిన్ ఎం ఇస్తున్నారు మాంసం గుడ్లు ఎన్ని



సార్లు ఇస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఈ నెలలో ఒకే సారి మాంసం ఇచ్చారు వారం క్రితం గుడ్డు ఇస్తే మళ్ళీ నిన్న ఇచ్చారు అని తెలిపారు.విద్యార్థులతో మెను ప్రకారం వారానికి 2 సార్లు మాంసం 5 సార్లు గుడ్లు ఇవ్వాలి మీకు ఇస్తున్నార అని అడిగారు. విద్యార్థులు ఇవ్వడం లేదు అని చెప్పడంతో కాంట్రాక్టర్ మరియు సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి పిల్లకు భోజనానికి డబ్బు వెచ్చిస్తుంటే దానిలో మీరు కొరత పెడుతున్నార నీ,పాల నుండి పడితే ఏది పిల్లలకు సరైన క్వాంటిటి క్వాలిటీ అందించడం లేదు అని, జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తాను అని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చేస్తానని విద్యార్థులకు తెలిపారు.సమస్య తెలుసుకొని పాఠశాలలో పర్యటించి మా సమస్యని పరిష్కరిస్తున్నందుకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వెంటనే కలెక్టర్ కి ఎమ్మెల్సీ ఫిర్యాదు చేశారు.

# బాలల హక్కుల సంరక్షణపై అవగాహన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలంలోని పోరండ్లలో గల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బాలల హక్కుల సంరక్షణ, సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ పై అవగాహన కల్పించారు. బాలల హక్కుల పరిరక్షణ కొరకై ప్రభుత్వ హెల్ప్ లైన్ నెంబర్లు 1098,పోలీసు వారి హెల్ప్ లైన్ నెంబర్ 100, సఖి వన్ స్టాప్ సెంటర్ 181, వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ నంబరు 14567. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, ఎలక్ట్రానిక్ వేస్టేజ్ పైన పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తేజ ఫౌండేషన్ సభ్యులు అటుకుల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామ్ మనోహర్ చారి, ఉపాధ్యాయ బృందం, చైల్డ్ లైన్ సూపర్వైజర్ నీలం అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతి మనిషికి రక్షణ కవచం రాజ్యాంగం

**సూర్య- కోరుట్ల**



దేశంలోని ప్రతి మనిషికి రక్షణ కవచముల రాజ్యాంగం పనిచే స్తుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద 75 వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ,రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల సీఐ సురేష్ బాబులు వేరువేరుగా రాజ్యాంగం పుస్తకాలను ఆవిష్కరించి పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వసంత్రం వచ్చిన కానీ దేశానికి రాజ్యాంగమే లేదన్నారు. అప్పుడు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశ పరిపాలన ,ప్రతి మనిషికి కావలసిన హక్కులను అందులో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, బి ఆర్ ఎస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఫాయిం ,సంఘ నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఉయ్యాల శోభన్, పేట భాస్కర్, పసుల కృష్ణ ప్రసాద్, శని గారపు రాజేష్, కోడిపెల్లి సురేష్, భూపెల్లి నగేష్, చిట్యాల లచ్చయ్య, బలవంతుల సురేష్, మోర్తాడ్ రాజశేఖర్, అల్లం రాజమౌళి, సురేందర్, దేవయ్య, వివిధ పార్టీల నాయకులతోపాటు సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కు ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి కాలు ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఉండగా వారిని వారి స్వగృహంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంట నాయకులు నారపాక రమేష్,పర్వతం రవి, శ్రీనివాసరావు ,మారుతి, రామకిష్టు గంగాధర్ ,హరీష్, వినోద్, నాయకులు తదితరులు ఉన్నరు.

# కొండగట్టులో మొక్కు తీర్చుకున్న “అడ్లూరి” అభిమాని

**సూర్య బుగ్గారం**



ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విజయం సాధిం చాలని ఆయన అభిమాని, కాంగ్రెస్ నాయకులు జంగ శ్రీనివాస్ కొండగట్టు ఆంజనేయ స్వామి కి తలనీలాలు సమర్పిస్తామని మొక్కుకుని నేటికి ఏడాది పూర్తయిన సందర్బంగా మొక్కు చెల్లించుకుని నాయుకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జంగ శ్రీనివాస్ సంవత్సరం క్రితం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 2023 ఎన్నికల్లో ధర్మపురి ఎమ్మెల్యే గెలుస్తే కొండగట్టు అంజన్న కు తల నీలాలు అర్పిస్తానని మొక్కుకొని నేటికీ సంవత్సరం పూర్తి అయినా సందర్బంగా మంగళవారం కొండగట్టు అంజన్న కుదర్శించుకుని,పూజలు చేసి తల నీలాలు సమర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శాలువా తో సన్మానం చేసి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, నాయకులు నర్సగౌడ్, శంకర్, రాజన్న, పోసన్న, ప్రేమ్ కుమార్, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ తప్పులు లేకుండా చేయాలి

## - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.

**సూర్య మెట్‌పల్లి:-**



సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తప్పులు లేకుండా పగడ్బందీగా చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సిబ్బందికి సూచించారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో సందేహాలు, ఇబ్బందులు, టెక్నికల్ ప్రాబ్లం ఉంటే వెంటనే టెక్నికల్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు.ఆయన వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ మహేశ్వర, మున్సిపల్ కమిషనర్ మోహన్ తదితర అధికారులు ఉన్నారు.

# యూసఫ్ నగర్ లో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని యూసఫ్ నగర్ గ్రామంలో ప్రజాపాలన విజయోత్సవాల లో భాగంగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈరోజు గ్రామపంచాయతీలో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గురించి ప్రజలకు వివరించిన స్థానిక ప్రజాప్రతినిధులు. ఈరోజు ప్రజలందరూ అనుభవిస్తున్న ఫలాలన్నీ కూడా రాజ్యాంగంలోనివే అని పేర్కొన్నారు. అనంతరం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సఫాయి కార్మికులను మరియు కారొబర్ ను స్థానిక ప్రజాప్రతినిధులు మరియు స్పెషలాఫీసర్ అధికారులు కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న మండల విద్యాధికారి గంగుల నరేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్, గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి పృద్వి, మాజీ సర్పంచ్ తుకారం, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు ముక్కెర లింబాద్రి, గుగ్గిళ్ళ శ్రీనివాస్, మాసుల సత్యనారా యణ, మచ్చ శంకర్, కారోబార్ రాజ్ కుమార్, సఫాయి కార్మికులు నరసయ్య, గోపాల్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ

**సూర్య బీర్పూర్**



ప్రజా పాలన విజయోత్సవాలు సందర్భంగా పంచాయతీ దినోత్స వంలో భాగంగా బీర్పూర్ మండలంలో ఇటీవల ఎమ్మెల్యే కృషితో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డ నరసింహులపల్లి ఇందిరా నగర్ గ్రామం మొదటి ఎస్సీ గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మంగళవారం భూమి పూజ చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మొదట అంబేద్కర్ విగ్రహా నికి పూల మాల వేసి నివాళులు అర్పించారు,అనంతరం సామూహిక ప్రతిజ్ఞ లో పాల్గొనీ,గ్రామ పంచాయతీ కార్మికులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ ప్రజాప్రతినిదులు, నాయకులు, అధికారులు, జిల్లా అంబేద్కర్ సంఘం సభ్యులు,మహిళలు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రావు పేట్‌లో రాజ్యాంగ దినోత్సవం

**సూర్య మేడిపల్లి**



బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి సమానత్వం ఏకత్వమని నమ్మి భారత దేశ ప్రజలకోసం కష్టపడి రాసిన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకట్ రావు పేట్ గ్రామంలో మంగళవారం రోజు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులఆర్పించి భారత రాజ్యాంగాన్ని గౌరవించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రావు పేట్ తాజా మాజీ సర్పంచ్ కాటిపెల్లి జగన్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్,భీమారం సొసైటీ ఛైర్మన్ కానుగంటి శ్రీనివాస్,తెలంగాణ అంబేద్కర్ సంఘం యూత్ మండల ప్రెసిడెంట్ బంగారు దీపక్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం డీ.సయ్యద్,కాంగ్రెస్ పార్టీ గ్రమశాఖ ప్రెసిడెంట్ కొత్త పెల్లి అజయ్,టీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ప్రెసిడెంట్ ఎం డీ.నజీర్,డీ ఎస్పీ మండల భాద్యులు చిట్యాల ప్రశాంత్,ఎస్ ఎం సీ మాజీ చైర్మన్ వద్లకొండ గంగాధర్,మల్లారెడ్డి,సుమ్మన్త్,శ్రీనివాస్,రమేష్,బింగి నవీన్,రూపాయల నర్సయ్య లు పాల్గొన్నారు.



# అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు కృషి చేసిన జువ్వాడి కి, కృతజ్ఞతలు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని ధర్మారం గ్రామంలోని అంగన్ వాడి కేంద్రం నూతన భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలని మంజూరుకు కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుకు కృతజ్ఞతలు తెలుపుతూ .తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు, మరియు జువ్వాడి నర్సింగ రావు, ,జువ్వాడి కృష్ణారావులకు, అంగన్ వాడి కేంద్రం మరియు గ్రామస్థుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బాపురెడ్డి,మాజీ ఎంపిటిసి సుభాష్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి, వీడిసి చైర్మన్ బుచ్చన్న, సాగర్, ముత్తారెడ్డి,మల్లారెడ్డి, పాల్గొన్నారు.

# దేశ ప్రజల గుండెచప్పుడు రాజ్యాంగం

**సూర్య- కోరుట్ల**



దేశ ప్రజల గుండెచప్పుడు రాజ్యాంగమని కోరుట్ల వ్యవ సాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాశిరెడ్డి మోప ాన్ రెడ్డి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు రాస భూమయ్యలు అన్నారు. మంగళవారం కోరుట్లలో విలీన గ్రామమైన ఏకీన్ పూర్ లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో అంతో ఇంతో మానవ విలువలు ప్రజాస్వామ్యం అన కలుగుతున్నాయి అంటే దానికి కారణం రాజ్యాంగమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బద్ది సుజాత మురళి,అంబేద్కర్ సంఘ నాయకులు మ్యాదరి రాజేష్, గోరు మంతుల నారాయణ, బైర స్వప్నకర్, అంబటి కరుణాకర్, పెద్దలు, భూ పెల్లి నాగేష్, మ్యాదరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావన సమాజ హితాన్ని కోరుకుంటుంది

**- బిజెపి సీనియర్ నాయకులు పి సుగుణాకర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కార్తిక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో ఈరోజు కరీంనగర్ గాంధీ రోడ్ లోని టీటీడీ కళ్యాణమండపం ఆవరణలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ గారి నిర్వహణలో కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోత్సవాలతో భక్తి పాటలతో టీటీడీ ప్రాంగణం మారు మ్రోగింది. వేలాది భక్తులు దైవస్మరణతో దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పి సుగుణాకర్ రావు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ భక్తి భావన, ఆధ్యాత్మికత మానవన్ని చక్కటి మార్గంలో నడిపిస్తుందని, దైవచింతనతో సమాజ హితం కొరకు పాటుపడతారని అలాంటి భక్తి భావనను పెంపొందించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మన దేశంలో ప్రజాస్వామ్య విలువలు శాంతిభద్రతలు ఉండటానికి ప్రధాన కారణం మన సమాజంలో తరతరాల నుండి వస్తున్న ఆచారాలు సాంప్రదాయాలు దోహదం చేస్తున్నాయని అన్నారు. మనవులు తన కుటుంబంతో, సాటి వ్యక్తులతో, ప్రకృతిలో ఎలా జీవించాలనే అనేక విషయాలు మన పూర్వీకులు మనకు వారసత్వంగా తెలుపుతూ వస్తున్నారని అందుకే మన దేశం ప్రపంచ దేశాలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని తెలిపారు. మన సమాజం దేశం సమైక్యంగా సంక్షేమ దిశలో పయనించుటకు మనలో ఉన్న ఆధ్యాత్మిక భావన కారణమని అలాగే మన పురాణాలు, శాస్త్రాలలో తెలిపిన విధంగా



వ్యవహరించాలని తెలిపారు. మహేశ్వర శర్మ మాట్లాడుతూ కార్తిక మాసం మనకు ఎంతో విశిష్టమైనదని శివకేశవులు ఇరువురిని ఈ మాసంలో పూజిస్తారని అలాగే దీపారాధన ఉద్దేశం కేవలం చీకటిని తొలగించుట మాత్రమే కాదని మనలోని, సమాజంలోని చెడును తొలగించి మంచిని పెంపొందించుటడమే లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, వేలాది భక్తులు, గంప జగన్, హరికుమార్ గౌడ్, మహిపాల్, భాగ్య, శైలజ, విజయలక్ష్మి, దుర్గం మారుతి, తాడూరి బ్రహ్మం, నరహరి, పిట్ల స్వామి, రమేష్, జెడి భగవాన్, మిరియాల్కార్ ఆనంద్ మొలుగురి కిషోర్, సతీష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.







# పార్థీవ దేహం చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి దానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్, భగత్ నగర్ నివాసి వీరగోని పెంటయ్య (రిటైర్డ్ %వీఞూ%, ఉపాధ్యాయ సంఘ నాయకులు) సతీమణి లక్ష్మి అనారోగ్యంతో మరణిం చగా,వారి పార్థీవ దేహాన్ని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో దానం చేయ డం జరిగింది.గతంలో పెంటయ్య -లక్ష్మి దంపతులు సదాశయ ఫౌండేషన్ వారికి శరీర దానం చేస్తామని అంగీకార పత్రాలపై సంతకాలు చేసి ఇవ్వడం జరిగింది.వారి ఆశయం మేరకు కుటుంబ సభ్యులు గౌరవించి లక్ష్మి దేహం దానం చేశారు. సమాజ హితం కోరి భావి డాక్టర్ల వైద్య పరిశోధనకు శరీరదానం చేసిన భర్త పెంటయ్య, కుమారులు ,కోడండ్లు సురేష్ -మానస, నరేష్ -కృష్ణవేణి, కూతుర్లు, అల్లుండ్లు సమత-తిరుపతి, సౌజన్య-శ్రీనివాస్ మరియు మనుమలు మనుమరాండ్లకు పాల్గొన్న ముఖ్యు లు అన్నవరం దేవేందర్, యం.రఘుశంకర్ రెడ్డి,రాజేందర్,కోల రాజమల్లు, సారయ్య గౌడ్ (మాజీ %ఓఞ్%),నారాయణ రెడ్డి,రవీందర్ రావు, జూకంటి జగన్నాథం, లచ్చయ్య సోమయ్య,శ్రీధర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, తెలంగాణ రచయితల వేదిక నాయకులు, సింగరేణి నాయకులు పి.చంద్ ,రాజయ్య, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కనకయ్య, రాంరెడ్డి, శంకర్రావు,వాసు అభినందనలు తెలిపి ,శరీర దాత లక్ష్మికి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ యాసిన్, ఎనాటమీ హెడ్ డాక్టర్ అనిత శరీర దాత కుటుంబానికి, సదాశయ ఫౌండేషన్ వారికి అభినందనపత్రం అందజేసి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- మానకొండూర్ ఎమ్మెల్యే : డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య మానకొండూర్**

రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా మానకొండూర్ మండలం రాఘవపూర్, ఊటూరు గ్రామాల్లో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మండలంలో నూతనంగా ఏర్పడ్డ రాఘపూర్ గ్రామ గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల నిధులతో ఎమ్మెల్యే భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. అనంతరం ఊటూరు గ్రామంలో 50 లక్షలతో సిసి రోడ్, 12 లక్షలతో అంగన్ వాడి భవనం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ



పథకంలో పశువుల పాపకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తవుతున్న తరుణంలో ప్రభుత్వం చేసిన కార్యక్రమాల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ.వరలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,గసికంటి సంపత్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి,గోపు శ్రీనివాస్ రెడ్డి,బొంగోని సునీల్ గౌడ్, వంగల మల్లేశం గౌడ్,చలిగంటి సంపత్,మాచర్ల తిరుపతి,మీస సత్యనారాయణ, కొండ్ర సురేష్, కనుకం అశోక్, కొత్తకొండ శంకర్, రామిడి తిరుపతి, బందెల మహేందర్, రామగిరి సంతోష్, వంగల మనోహర్ గౌడ్, వి. శ్రీనివాస్, అజయ్, రమేష్,హరీష్, పి.రమేష్,నేతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**



సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని మంగళ వారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ పనుల జాతరలో భాగంగా మండల కేంద్రంలోని కోరుట్ల - వేములవాడ రహదారి నుండి మోడల్ స్కూల్ వరకు రూ: కోటి ముప్పది లక్షలతో సి సి రోడ్డు, దూలురు లో రూ:85 లక్షలతో దూలురు - తక్కళ్లపల్లి రోడ్డు పై లో లెవల్ వంతెన నిర్మాణం కు భూమి పూజ నిర్వహించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తున్నామని అన్నారు. సిరికొండ గ్రామానికి 33/11సబ్ స్టేషన్ మంజూరు, మన చిరకాల కోరిక సూరమ్మ ప్రాజెక్టు పనులను ప్రారంభించుకుంకున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి,తహశీల్దారు వినోద్ కుమార్, ఎంపిడిఓ శంకర్ , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ లో తప్పులు దొర్ల వద్దు

**- పెద్దపల్లి డీఎల్పీఓ వేణుగోపాల్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సామాజిక సమగ్ర ఇంటింటి కుల గణన కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో తప్పులు దొర్ల వద్దని పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న డాటా ఎంట్రీ పనులను ఆయన పరిశీలించారు. మండలం లో ప్రభుత్వము సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గనన అంశాలపై సర్వే పూర్తిచేసిన వివరాలను డాటా ఎంట్రీ జరుగుతుందన్నారు. డాటా ఎంట్రీ లో ఎటువంటి తప్పులు దొర్లకుండా చూడాలన్నారు.మండలంలో 24 గ్రామాలలో నిర్వహించిన సర్వే వివరాలను 30 మంది ఏనుమ్యూరేటర్లు ఎంట్రీ చేస్తున్నారన్నారు. ఈ మేరకు గత మూడు రోజులుగా డేటా ఎంట్రీ పనులు వేగవంతంగా నడుస్తున్నాయని తెలిపారు. మండలం లో సర్వే దాదాపుగా పూర్తి కావచ్చిందని, డోర్ లాక్ చేసిన గృహాలు మినహా అన్ని గృహాల సర్వే పూర్తి అయిందని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీఒ గోవర్ధన్,ఏపీవో మంజుల, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, ఏ ఎస్ ఓ శ్రీ వాణి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండలంలోని గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వము పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి మండలంలోని దొంతపూర్ గ్రామంలో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి, గాదెపెల్లి గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన పంచాయితీ కార్యలయ భవన నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అంగన్వాడీల ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్న పిల్లల అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి చేసుకోనున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.ధర్మపురి మండలానికి చెందిన దొంతపూర్, గాదెపల్లె గ్రామాలకు చెందిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ ప్రాంతానికి సంబంధించిన లిఫ్ట్ ల నిర్వహణ గురించి అధికారులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ విషయంలో కూడా గ్రామ సభ నిర్వహించి అర్హులైన పేదవారికి ఇండ్లను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి,సంక్షేమమే ప్రజా ప్రభుత్వ అజెండా

**- ఆరు గ్యారంటీల అమలతో ప్రతి గడపకు సంక్షేమం - బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్**



**సూర్య ఎండపల్లి**

అభివృద్ధి సంక్షేమమే అజెండా గా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఆరు గ్యారంటీ ల అమలుతో ప్రతి కుటుంబానికి సంక్షేమం అందుతుందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని సూరారం గ్రామంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సిఆర్ఆర్ గ్రాంట్ కింద రెండు కోట్ల 30 లక్షల వ్యయంతో మంజూరైన సూరారం గోపాలరావుపేట బీటి రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలలోని 140 గ్రామాలో 500 కోట్ల రూపాయలు విలువైన అభివృద్ధి పనులను మంజూరు చేశామని, ఉపాధి హామీ ద్వారా అధికారంలోకి వచ్చిన తర్వాత 10 కోట్ల అభివృద్ధి పనులు, మరో 9 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, ధర్మారం, వెల్గటూర్ మండలాల చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి 500 కోట్ల అంచనా తో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకున్నామని, రిజర్వాయర్ నిర్మాణంతో రెండు మండలాల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలులో మూడు గ్యారెంటీలు అమలవుతున్నాయని, రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా వంటి పథకాలను అమలు పరుస్తామని,ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికాంత్, ఆర్ ఐ అన్వేష్, పంచాయతీ రాజ్ , ఏ ఈ, డి ఈ ,సూపర్వైజర్, గ్రామపంచాయతీ సెక్రెటరీ జ్యోతి, ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, సహకార సంఘ చైర్మన్ గూడ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిసిసి అధికార ప్రతినిధి తాటిపర్తి శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, కందికట్ల రాజేష్ ,గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, పూదరి రమేష్, సోమిశెట్టి రమేష్, కొంగల జగదీశ్వర్ రెడ్డి, సూరారం మాజీ సర్పంచ్ లచ్చయ్య,గంగుల రవి, రంగు తిరుపతి, బాలసాని మల్లేశం, దూడ భూమయ్య,గుండ సదానందం,ఆవుల తిరుపతి, శ్రావణ్ రెడ్డి, శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే నా లక్ష్యం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిజమైన అభివృద్ధి పల్లెల సంక్షేమంతోనే సాధ్యం అవుతుంది అని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం 2,750 కోట్లరూపాయలను ప్రభుత్వం కేటాయించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ఞూ% రఘువరన్,ఎంపిడివో స్వరూప,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు నర్సింగరావు, రవీందర్ రెడ్డి పిసిసి కార్యవర్గ సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి,గుడి మల్లిఖార్జున్ రెడ్డి, అబ్బిడి లక్ష్మారెడ్డి, వెల్మ రాంరెడ్డి, డైరెక్టర్లు కదారి మల్లేశం, నాగభూషణ్ రెడ్డి, రామిడి శేఖర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, అయిలయ్య, రామస్వామీ,చంద్రమోహన్ రెడ్డి, రాజమల్లు, కవ్వం మధు,వినోద్ రెడ్డి,మహేష్,అజయ్,మ్యాక రమేష్,ప్రసూన్,అధికారులు, గ్రామ ప్రజలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెజిటెడ్ అధికారుల జిల్లా కార్యవర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని విశ్వకర్మ భవన్ ఫంక్షన్ హాలులో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కందుకూరి రవిబాబు, ప్రధాన కార్యదర్శిగా మామిడి రమేష్, అసోసియేటెడ్ అధ్యక్షులుగా అరిగెల అశోక్, కోశాధికారిగా గణేష్ తోపాటు 20 మందితో కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారులుగా రవీందర్, గంగుల సంతోష్ కుమార్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు శ్యామ్, ఉపేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, శిరీష పాల్గొన్నారు.

## మానేరు రివర్ ఫ్రంట్‌కు జగపతిరావు పేరు పెట్టాలి

**- విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించాలి**

**- జిల్లా కలెక్టర్, ఆర్డీవోకు వెలిచాల సాధన సమితి నేతల వినతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తుది శ్వాస విడిచే వరకు నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ టైగర్, దివంగత నేత వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టేలా కృషి చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో కుందారం మహేశ్వర్‌కు మంగళవారం వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండీ ఖషిద్, పులి నరసింహారావు, డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వేరువేరుగా వినతిపత్రాలు అందజేశారు. అదేవిధంగా కరీంనగర్ నగర పరిధిలో వెలిచాల జగపతి రావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఆర్డిఓ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన తగిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, ఇందుకోసం శాయశక్తులకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్పొరేటర్ బుచ్చిరెడ్డి సైతం ఈ విషయాన్ని మంత్రి తో మాట్లాడి మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతి రావు పేరు పెట్టడంతో పాటు 20 గుంటల స్థలం కేటాయించాలని కోరుతానని పేర్కొన్నారు.

## రాజ్యాంగం ద్వారానే దేశ పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం లభించింది

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




రాజ్యాంగం ద్వారానే దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం లభించిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి మాట్లాడారు.రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా.. జిల్లావాసులకు భారత రాజ్యాంగ దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గనిర్దేశనంలో అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు.1949 నవంబర్ 26 న రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంతో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతోందని చెప్పారు. దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన రాజ్యాంగ నిర్మాతలను సంవిధాన్ దివస్ రోజున స్మరించుకోవడమే కాకుండా రాజ్యాంగ విలువలు కాపాడుతూ ఆ మహాశయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రతినిత్యం మన హక్కులు, బాధ్యతలను గుర్తుచేస్తూ అందరికీ సమానావకాశాలతో ప్రగతిపథంలో బాటలు వేయడానికి నిత్యస్ఫూర్తిగా నిలిచే మూలస్తంభం మన రాజ్యాంగమని పేర్కొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేదిలేదు

**- ప్రార్థన స్థలాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**- ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి**

**సూర్య బుగ్గారం**

ప్రార్థన స్థలాలైన దేవాలయాలు, చర్చీలు, మజిదుల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జగిత్యాల జిల్లా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనర్సింహారెడ్డిసూచించారు.మంగళవారం ధర్మపురి సర్కిల్ పరిధిలోని బుగ్గారం పోలీసు స్టేషన్లో ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి తో కలిసి ప్రార్థన స్థలాల నిర్వహకులతో సీఐ రాం నర్సింహారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేర0 చేసిన వారిని కెమెరాలో నిక్షిప్తమైన ఆధారాల మూలంగా పట్టుకోవడమే కాకుండా నేరాల నియంత్రణ చేయవచ్చని తెలిపారు. గ్రామాలలో సైతం సీసీ కెమెరాల ఏర్పాటు చేసినట్లయితే దొంగతనాలను అరికట్టవచ్చన్నారు. అసాంఘిక కార్యకలాపాల పట్ల పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని, ఇట్టి విషయాల పట్ల పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సీఐ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో యువత గంజాయి పట్ల ఆకర్షితులై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సిఐ రాంనర్సింహారెడ్డి ప్రజలకు సూచించారు. బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బుగ్గారం మండల పరిధిలో ఎలాంటి అవాంచనీయ, అసాంఘిక కార్యకలాపాలు జరిగిన యూనిఫామ్ లేని పోలీసులైన ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

**- మెట్పల్లి డి.ఎస్.పి రాములు**

**సూర్య- కోరుట్ల**



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని మెట్పల్లి డి.ఎస్.పి ఏ. రాములు హెచ్చరించారు. మంగళవారం కోరుట్ల పోలీస్ స్టేషన్లో సర్కిల్ పరిధిలో మంగళవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జరిగిన రౌడీ మేళాలో డీఎస్పీ పాల్గొన్నారు. అనంతరం వారి నీఉద్దేశించి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, అలాగే చట్ట విరుద్ధమైన పనులు కూడా చేయకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్ల యొక్క ప్రస్తుత వివరాలను సేకరించి వారిపై నిఘా పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సీఐ తో పాటు సర్కిల్ పరిధి ఎస్సైలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ బాబు, ఎస్సైలు శ్రీకాంత్, శ్యామ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహం చేసుకున్న వారికి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య -కోరుట్ల**

కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రభుత్వం అందించినప్రోత్సాహం నిమిత్తం (SC అభివృద్ధి శాఖ) నుండి మంజూరైన చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కోరుట్ల నియోజకవర్గనికి చెందిన వారు5 కులాంతర వివాహం చేసుకోగా వారికి పన్నెండు లక్షల యాభై వేల రూపాయల విలువ చేసే అయిదు చెక్కులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారిశెట్టి రాజేష్, ఫయేం, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

